ఇస్లాం

సరళమైన మార్గదర్శి

ప్రజలకు వారి భాషలో – సరళమైన శైలిలో ఆధునిక పద్ధతిని అనుసరించి ఇస్లాం ధర్మాన్ని పరిచయం చేయడానికి అందమైన చిత్రాలతో కూర్చబడిన చిరు పుస్తకం.

అనువాదం

సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమరీ

The Simplest Guide to ISLAM

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

మొదటి ప్రచురణ

ఇస్లాం సరళమైన మార్గదర్శి

కాపీరైట్ ప్రత్యేకించబడింది
ప్రచురణ హక్కు © IPC, కువైట్, 2023
హెచ్చరిక
IPC కువైట్ మరియు ఉసూల్ సెంటర్ నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ బుక్‌లెట్ లేదా దానిలోని భాగాలను బదిలీ చేయడానికి లేదా తిరిగి ముద్రించడానికి అనుమతి లేదు.

వివరాల కోసం, లేదా సలహాల కోసం, దయచేసి క్రింది వాటికి సందేశం పంపండి:
ipce@alnajat.com.kw
info@guidetoislam.com
muhammadpocketguide@gmail.com

డిపాజిట్ నంబర్: 6835/1443
అంతర్జాతీయ ప్రచురణ నంబర్: 6-19-8366-603-978
మొదటి ప్రచురణ: జనవరి 2026

www.guidetoislam.com

ISLAM PRESENTATION COMMITTEE

ఇస్లాం

సరళమైన మార్గదర్శి

وَمَنْ أَحْسَنُ دِينًا مِّمَّنْ أَسْلَمَ وَجْهَهُ لِلَّهِ وَهُوَ مُحْسِنٌ وَاتَّبَعَ مِلَّةَ إِبْرَاهِيمَ حَنِيفًا وَاتَّخَذَ اللَّهُ إِبْرَاهِيمَ خَلِيلًا (سورة النساء: ١٢٥)

ఒక వ్యక్తి తనను తాను అల్లాహ్ కు పూర్తిగా సమర్పించుకొని తదనుగుణంగా తన నడవడికను సరిదిద్దుకున్నాడు. అతను ఇబ్రాహీం సంప్రదాయాన్ని కూడా పాటిస్తున్నాడు, అల్లాహ్ తన మిత్రుడిగా చేసుకున్న ఇబ్రాహీం సంప్రదాయాన్ని. ఇలాంటి వ్యక్తి జీవితం కంటే మరెవరి జీవిత విధానం శ్రేష్ఠమైనదవుతుంది? (సూరత్ అన్–నిసా: 125)

భిన్న వయస్సు గల ప్రజలకు వారి భాషలో, సరళమైన శైలిలో ఆధునిక పద్ధతిని అనుసరించి ఇస్లాం ధర్మాన్ని పరిచయం చేయడానికి అందమైన చిత్రాలతో కూర్చబడిన చిరు పుస్తకం.

ఈ పుస్తకం ఇస్లాంను పరిచయం చేయడం కోసం అత్యుత్తమ ప్రమాణాలతో కూర్చబడిన పుస్తకం.

మీరు ఇస్లాం ధర్మాన్ని సులభంగా చదివి, అర్థం చేసుకోవడానికి అవసరమైన కొన్ని మంచి పుస్తకాలలో మేము మీ కోసం సేకరించిన ఈ పుస్తకం చాలా ఉత్తమమైనది.

మాకన్నా ముందు ఇస్లాం ధర్మాన్ని పరిచయం చేయడానికి కలం పట్టిన మన పండితులందరికి అల్లాహ్ గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించాలి.

అలాగే మా ఈ చిరు కృషిని స్వీకరించి ప్రజలందరికీ ప్రయోజనం చేకూర్చాలని సర్వ శక్తిమంతుడైన అల్లాహ్ ను వేడుకుంటున్నాము!

بسم الله الرحمن الرحيم

అనంత కరుణామయుడు అపార దయాళువు అయిన అల్లాహ్ పేరుతో
ప్రారంభిస్తున్నాను.

"స్తుతిస్తోత్రాలకు అలాహ్ మాత్రమే అర్హుడు. ఆయన ఎవర్నీ కొడుకుగా చేసుకోలేదు. విశ్వసార్వభౌమత్వంలో ఆయనకు ఎవరూ భాగస్వాములు లేరు. ఒకరి సహాయసహకారాలపై ఆధారపడటానికి ఆయన ఎంత మాత్రం అశక్తుడు కాదు." ఔన్నత్యం, అద్భుత శక్తిసామర్థ్యాలరీత్యా ఆయన ఎంతో మహోన్నతుడు, ఘనాఘనుడు. ప్రవక్త ముహమ్మద్ (స) వారిపై అల్లాహ్ కృపా కటాక్షాలు కురియుగాక! ఆయన అల్లాహ్ సందేశమైన ఖుర్ఆన్ గ్రంథాన్ని భూవాసుల వరకు చేరవేశారు. అది అంతకు ముందు వచ్చిన దైవ గ్రంథాలను ధృవీకరిస్తుంది, వాటి సారాంశాన్ని సంరక్షిస్తుంది.

సర్వలోక సృష్టికర్త అయిన అల్లాహ్ తన అపారమైన జ్ఞానంతో విశ్వాన్ని సృష్టించి, అందులోని ప్రతి వస్తువుకు సంబంధించిన విధి విధానాలను నిర్ధారించాడు. ముఖ్యంగా మానవులకు మంచీ చెడులనే రెండు మార్గాలను చూపాడు. దానికోసం ఆయన వారిని వినేవారుగా, చూసేవారుగా రూపొందించాడు. అర్థం చేసుకోవడానికి హృదయాన్ని అనుగ్రహించాడు. వారి మార్గదర్శనార్థం – అనేక మంది ప్రవక్తలను ప్రభవింపజేశాడు. వారు అల్లాహ్ సందేశాన్ని ప్రజల వరకు చేరవేసేవారు. ఇక ప్రజల్లో ఎవరయితే దైవ ప్రవక్తలను విశ్వసించి, వారి బాటన సాగిపోతారో వారు సన్మార్గం పొందుతారు, వారు వారి ప్రభువు ప్రసన్నతను చూరగొనడం తోపాటు, ఆయన వారి కోసం సిద్ధం చేసి ఉంచిన స్వర్గవనాలను సొంతం చేసుకుంటారు. అలా నడుచుకునే ప్రతి వ్యక్తి – అల్లాహ్ ఆదేశపాలన మూలంగా ఆత్మశాంతితో ప్రశాంత జీవితం గడుపుతాడు. మరెవరయితే, దైవ ప్రవక్తల మార్గాన్ని కాదని ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ, తప్పు త్రోవలు త్రొక్కి, చెడు బాటన నడుస్తాడో, అతను ఘోరమైన నష్టానికి గురవుతాడు. అతను చేసిన కృషి, పడిన శ్రమంతా వృధా అవుతుంది.

అల్లాహ్ మానవాళికి చేసిన మేళ్లు అగణ్యం. ఆయన మానవాళికి చేసిన మేళ్లలో మహా గొప్ప మేలు దైవ ప్రవక్తలను ప్రభవింపజేసి, దైవ గ్రంథాలను అవతరింపజేయడం. తన దాసుల యెడల అల్లాహ్ కారుణ్యం ఏమిటంటే, వారు ఎప్పుడప్పుడు సన్మార్గం తప్పారో అప్పుడప్పుడు – దైవ ప్రవక్తలు పంపిన మరచిన మార్గాన్ని గుర్తు చేసి సన్మార్గం మీద నడిచేలా సుశిక్షణ ఇచ్చే ఏర్పాటు చేశాడు. అలా వచ్చిన యావన్మంది ప్రవక్తలు దైవాదేశాల ప్రకారం జీవించి అనేక గొప్ప ఆదర్శాలను నెలకొల్పి వెళ్లారు. ఆ ప్రవక్తల పరంపరలో – చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ (స). ఆయన గ్రంథాలలో కట్టకడపటి గ్రంథం ఖుర్ఆన్ . ఆయన ధర్మశాస్త్రాలలో అంతిమ శాస్త్రం–ఇస్లాం ధర్మ శాస్త్రం.

భూమండలం మీద నివసించే ఏ మానవుడయినా–అల్లాహ్ తన దాసుల కోసం సమ్మతించి ఆమోదించిన సత్య దఁర్మాన్ని అనుసరించడం తప్ప మార్గాం తరం లేదు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

ఆయన నూహ్‌కు ఆదేశించిన జీవనమార్గాన్నే మీకోసం నిర్దేశించాడు. (ప్రవక్తా!) దానినే ఇప్పుడు దివ్యావిష్కృతి ద్వారా నీ దగ్గరకు పంపించాడు. ఈ జీవన మార్గాన్నే మేము ఇంతకు పూర్వం ఇబ్రాహీం, మూసా, ఈసాలక్కూడా అందజేస్తూ అందులోనే (జీవితాంతం) స్థిరంగా ఉండాలని, వర్గభేదాలు సృష్టించకూడదని హెచ్చరించాం. ఈ విషయాన్ని గురించే నీవు బోధిస్తున్నప్పుడు బహుదైవారాధకులు బెదిరి పోతున్నారు. అల్లాహ్ తాను కోరిన మనిషిని తనవాడిగా చేసుకుంటాడు. తన వైపు మరలేవాడికే ఆయన తన సాన్నిధ్యానికి చేరుకునే మార్గం చూపిస్తాడు. (అష్–షూరా: 13)

ఈ పుస్తకంలో ఇస్లాం ధర్మానికి సంబంధించిన అందమైన విషయాలన్నీ స్పష్టంగా పేర్కొనబడ్డాయి. ఇస్లాం ఇచ్చే సుశిక్షణ గురించి, ఇస్లాం చెప్పే యదార్థ విషయాల గురించి సంక్షిప్తంగా తెలియజేయడం జరిగింది. తద్వారా ప్రజలు – వారి నిజ ప్రభును గుర్తించి, ఆయన ఆదేశాలకనుగుణంగా జీవించి, ఆయన పంపిన ప్రవక్తలను విశ్వసించి, ఆయన అవతరింపజేసిన గ్రంథ జ్యోతికి అనుగుణంగా నడుచుకుంటూ – ఆయన ప్రసన్నతను, అనుగ్రహ భాగ్యాన్ని స్వంత చేసుకోవడం ద్వారా బాహ్య సౌఖ్యాన్ని, అంతర్గత శాంతిని పొందాలన్నదే లక్ష్యం.. మనందరి ప్రభువు ఇలా ఉపదేశిస్తున్నాడు;

నా కారుణ్యం యావత్తు సృష్టిని ఆవరించిఉంది. అలాగే దుష్కార్యాలు మానేసి, నా సూక్తులు విశ్వసించి (పేదల ఆర్థిక హక్కయిన) జకాత్ విధి నెరవేర్చేవారికి మాత్రమే నేను మేలు రాసి పెడ్తాను." దైవ సందేశహరుడు, నిరక్షరాస్యుడైన ఈ (ముహమ్మద్) ప్రవక్తను అనుసరించే వారికి (నేడీ మేలు రాయబడింది). ఇతని ప్రస్తావన వారి దగ్గరున్న తౌరాత్, ఇన్జీల్ గ్రంథాలలో కూడా ఉంది. అతను మంచి పనులు చేయమని (ప్రజలను) ఆదేశిస్తాడు. చెడుల నుండి వారిస్తాడు. వారికోసం పరిశుద్ధ వస్తువుల్ని ధర్మసమ్మతం చేస్తాడు. అశుద్ధ వస్తువుల్ని నిషేధిస్తాడు. వారి మీద పడిన (ఆంక్షల) భారం తొలగిస్తాడు. వారు చిక్కుకున్న (దురాచార) బంధనాల నుండి వారికి విముక్తి కలిగిస్తాడు. కనుక ఎవరు అతడ్ని విశ్వసించి సమర్థించి అతనితో సహకరిస్తూ, అతనిపై అవతరించిన (ఖుర్‌ఆన్) జ్యోతిని అనుసరిస్తారో వారే సార్థకజీవులు. వారినే విజయం వరిస్తుంది. (అల్–ఆరాఫ్: 157 ,156)

అల్లాహ్ మా ఈ చిరు కృషిని తన కృపతో స్వీకరించి, దీని ద్వారా ప్రజలకు మేలు చేకూర్చాలని, దీన్ని మిగిలి ఉండే సత్కార్యంగా చేయాలని, ఇందు నిమిత్తం సహకరించిన వారందరికీ గొప్ప ప్రతిఫలాన్ని అనుగ్రహించాలని, అందరూ సన్మార్గం వైపు నడిచేలా దీవించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాము.

సంక్షిప్త విషయ సూచిక

పన్నెండవ అధ్యాయం	ఇస్లాం యొక్క ఐదు మూల స్తంభాలు	13
పదమూడవ అధ్యాయం	ఇస్లాంలో పవిత్ర విషయాలు, స్థలాలు	27

ఆరవది: ఇస్లాం ధర్మ స్వీకారం

పద్నాల్గవ అధ్యాయం	నేను ఇస్లాం ఎలా స్వీకరించాలి?	47
పదిహేనవ అధ్యాయం	వారు ఇస్లాం ధర్మాన్ని ఎందుకు స్వీకరించారు?	55

❖ ❖ ❖

అనుబంధాలు

1	ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సంక్షిప్త పరిచయం	68
2	తౌరాత్ మరియు ఇంజీల్ లో ముహమ్మద్.(స).	71
3	ఇస్లాంను అధ్యయనం చేయడానికి ముఖ్యమైన వెబ్‌సైట్‌లు మరియు మూలాలు.	75
4	ఇస్లాం ఒక చూపులో	76
5	మూలాలు	82

విషయ పట్టిక

ఐదవది: ఇస్లాంలో ఆరాధన

12 ఇస్లాం యొక్క ఐదు మూల స్తంభాలు

★ ఇస్లాం ధర్మం ఐదు మూల స్తంభాలపై నిర్మించబడింది..... 13

★ రెండు సాక్ష్యాలు 15

★ ఐదు పూటల ప్రార్థనలు..... 16

★ జకాత్..... 18

★ రమజాన్ పూర్తి మాసపు ఉపవాసాలు 19

★ హజ్జ్ 20

13 ఇస్లాంలో పవిత్ర విషయాలు మరియు స్థలాలు

★ ఇస్లాంలో పవిత్ర స్థలాలు 27

(మస్జిద్ – అల్ – హరామ్, మస్జిద్ – అల్ – అక్సా మరియు మస్జిద్ – నబవీ)

* శుభవంతమైన గొప్ప రోజులు 34

(రమజాన్ నెల, లైలత్ అల్–ఖద్ర్, ధుల్–హిజ్జా యొక్క తొలి పది రోజులు,

అరఫా రోజు మరియు ఆషూరా దినం)

* శుభ ఘడియలు 39

* ఇస్లాంలో పండుగలు 41

(ఈద్ అల్–ఫితర్ మరియు ఈద్ అల్–అజ్హా)

విషయ పట్టిక

ఆరవది: ఇస్లాం ధర్మ స్వీకారం

14 **నేను ఇస్లాం ఎలా స్వీకరించాలి?**

★ నేను ముస్లింని ఎలా కాగలను?..... 47

★ ఇస్లాం ముందు జరిగిన వాటన్నింటిని ప్రక్షాళిస్తుంది..... 48

★ మీరు అల్లాహ్ సందేశాన్ని విశ్వసించి జీవిస్తే అల్లాహ్ మీతో ఏమంటాడు? 49

★ ధర్మ స్వీకారంలో బలవంతం లేదు..... 51

15 **వారు ఇస్లాం ధర్మాన్ని ఎందుకు స్వీకరించారు?**

★ ఇస్లాం స్వీకరించిన ప్రముఖులు మరియు గాథలు..... 55

అనుబంధాలు 67

* ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సంక్షిప్త పరిచయం 68

* తోరా (తౌరాత్) మరియు బైబిల్ లో ముహమ్మద్.(స)..... 71

* ఇస్లాంను అధ్యయనం చేయడానికి ముఖ్యమైన వెబ్‌సైట్‌లు మరియు మూలాలు..... 75

* ఇస్లాం ఒక చూపులో..... 82

మూలాలు..... 83




హజ్రత్ అబూజర్ (రజి) గారు చేసిన కథనం ప్రకారం కొంతమంది దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "దైవప్రవక్తా! ధనవంతులు పుణ్యంలో మమ్మల్ని మించిపోయారు. వాళ్ళు కూడా మాలాగే నమాజు చేస్తారు. మాలాగే ఉపవాసాలూ పాటిస్తారు. అయితే వాళ్ళు (మాకంటే ఎక్కువగా) తమ మిగులుధనం నుంచి సదఖాలు (దానధర్మాలు) చేస్తారు. (ఆ విధంగా మాకంటే ఎక్కువగా పుణ్యాన్ని సంపాదించగల్గుతున్నారు. మాకు ఆ అవకాశం లేదు)" అని విన్నవించు కున్నారు. దానికి ఆయన "సదఖాలు చేయటం కోసం అల్లాహ్ మీకు కూడా వేరే మార్గాలను సూచించాడే? నిస్సందేహంగా సుబ్హానల్లాహ్ అనడం కూడా ఒక సదఖాయే (పుణ్యకార్యమే). అల్లాహు అక్బర్ అనడం కూడా ఒక పుణ్యకార్యమే. అలాముదిల్లాహ్ అనటం కూడా ఒక పుణ్యకార్యమే. లా ఇలాహ ఇల్లల్లాహ్ అని పలకటం కూడా ఒక పుణ్యకార్యమే. మంచిని ఆదేశించటం ఒక సత్కార్యం. అలాగే చెడును నిరోధించడమూ ఒక సత్కార్యమే. ఆఖరికి మీరు మీ భార్యతో సంభోగించడం కూడా ఒక పుణ్యకార్యమే!" అని అన్నారు. ఇది విని వారు (ఆశ్చర్యంతో) "ఏమిటి.... మాలో ఎవరైనా తన లైంగిక కోరికను తీర్చుకుంటే దానిపై కూడా అతనికి పుణ్యం లభిస్తుందా? దైవప్రవక్తా!" అని సందేహ పడగా, దానికి ఆయన, "మీరే చెప్పండి. ఆ వ్యక్తి తన కోరికను అధర్మమైన మార్గంలో తీర్చుకుంటే అతని పాలిట అది పాపమా కాదా? (పాపమే). అలాగే అతను ధర్మసమ్మతమైన రీతిలో తన వాంఛను తీర్చుకుంటే అతనికి పుణ్యం లభిస్తుంది" అని విడమరిచి (చెప్పారు. (ముస్లిం

అయిదు

ఇస్లాంలో ఖిరాఢ్ను

దైవప్రవక్త (స) ఇలా అన్నారు:

ఇస్లాం అయిదు విషయాల ఆధారంగా నిర్మించబడింది. లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్రసూలుల్లాహ్ (అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త) అన్న సాక్ష్యం. నమాజు స్థాపన, జకాత్ చెల్లింపు, కాబా హజ్జ్, రమజాన్ ఉపవాసాలు. (బుఖారీ, ముస్లిం)




అధ్యాయం
12

ఇస్లాం అయిదు మూలాధారాలు

★ ఇస్లాం అయిదు విషయాల ఆధారంగా నిర్మించబడింది.

ఇస్లాం అయిదు విషయాల ఆధారంగా నిర్మించబడింది. వీటిలోని ఏ ఒక్క ఆధారాన్ని నిరాకరించడానికి వీలు లేదు. ఈ అయిదింటిని మనసా వాచా కర్మణా – త్రికరణశుద్ధితో అంగీకరిస్తేగానీ ఒక వ్యక్తి ముస్లిం కాజాలడు. ఇస్లాం మూలాధారాలకు అనుగుణంగా అమలు చేయడం అనేది – ఇస్లామీయ అఖీదా – తౌహీద్ కు లోబడి ఉంటుంది. అది ఒక్క అల్లాహ్ ను మాత్రమే నిజ ఆరాధ్య దైవంగా నమ్మడం, అలాగే మనకు ఆదేశించబడిన – అల్లాహ్ దూతలను, ఆయన గ్రంథాలను,ఆయన

1	షహాదహ్	సాక్ష్య వచనాన్ని నోటితో పలకాలి, మనస్ఫూర్తిగా నమ్మాలి, అవయవాల ద్వారా ఆచరణ ఛాయను ఇవ్వాలి. అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్, వ అష్హదు అన్న ముహమ్మద ర్రసూలుల్లాహ్.
2	నమాజు	అయిదు పూటల నమాజు వాటి వేళల్లో చేయడం
3	ఉపవాసం	పూర్తి రమజాన్ మాసపు ఉపవాసాలు.
4	జకాత్	షరీయత్‌లో నిర్ధారించబడిన ఆర్థిక స్థోమత కనక ప్రాప్తమయితే మనం అల్లాహ్ పట్ల కృతజ్ఞతాపూర్వకంగా 2.5 శాతం జకాత్ చెల్లించాలి. ఈ జకాత్ ఏడాదికి ఒకసారి విధిగా ఇవ్వబడుతుంది. జకాత్ పేదల, అభాగ్యుల హక్కు. దయచేసి ఫిఖ్‌హ్ పుస్తకాలలో జకాత్ రకాలు మరియు దాని పంపిణీ గురించి చూడగలరు. అంటే, లోహాలు, బంగారం, వెండి, పశువులు, ఖర్జూరాలు, ధాన్యాలు మరియు వాణిజ్య వస్తువులు వంటి వాటి ఆదేశాలు గురించి.
5	హజ్జ్	స్థోమత ఉన్న ప్రతి ముస్లింపై ఇది విధిగా చేయబడింది. జీవితంలో ఒక్కసారయినా వారు మక్కా వెళ్లి హజ్ చేసి రావాలి.



ఉబాదహ్ బిన్ సామిత్ (ర) గారి కథనం – దైవ ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు; ఎవరయితే లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లాహూ, వ అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్ (అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు లేడు, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త) అని సాక్ష్యమిచ్చి, ఈసా (అ) అల్లాహ్ దాసుడు మరియు ప్రవక్త – మర్యమ్ (అ) వైపునకు పంపబడిన వాక్యం, ఆయన ఊదిన ఆత్మ అని సాక్ష్యమిచ్చి, స్వర్గం సత్యం, నరకం సత్యం అని సాక్ష్యమిస్తారో – అలాంటి వారిని అల్లాహ్ స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు. అతని కర్మ ఎలా ఉన్నా సరే". (బుఖారీ, ముస్లిం)

1 షహాదహ్



సాక్ష్య వచనం ధర్మానికి పునాది, బలమైన ధ్వజస్థంభం వంటిది. అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్యుడు లేడు అని, ఆయనకు భాగస్వాములు లేరని, అయన తప్ప మరో నిజ పూజ్యనీయుడు లేడని, ఆయన మాత్రమే మన సకల ఉపాసనారీతులకు అర్హుడని అంగీకరించడం.

ఏ వ్యక్తి అయితే షహాదహ్ ను నోటితో పలికి, మనస్ఫూర్తిగా నమ్మి, దానికనుగుణంగా జీవిస్తానని దీక్ష బూనుతాడో అలాంటి వ్యక్తి ముస్లిం అని పిలువబడతాడు.



సాక్ష్య వాక్యం – అష్హదు అల్లా ఇలాహఇల్లల్లాహు వహ్దహు లా షరీక లాహూ, వ అష్హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్ అని పలకాలి.


ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అన్న సాక్ష్యం – ఆయన దైవ దౌత్య ధ్రువీకరణ. ఆయన అల్లాహ్ తరపు నుండి తీసుకొచ్చిన సందేశ అంగీకరణ. అలాగే ఆయనకు పూర్వం వచ్చిన దైవ ప్రవక్తలు – వారిలో కొందరిని గురించి అల్లాహ్ విశద పర్చాడు, కొందరిని గురించి ప్రస్తావించలేదు – వారందరినీ విశ్వసించడం.


నీకు పూర్వం వచ్చిన ప్రవక్తలలో కొందరి వృత్తాంతాలు నీకు తెలిపాము. అనేకమంది వృత్తాంతాలు తెలపలేదు. మేము మూసాతో (నేరుగా) సంభాషించాం. (అన్–నిసా: 164)

2 అయిదు పూటల నమాజు

నమాజు ఈమాన్ కు క్రియా రూపం

ఇస్లాం ధర్మం లో నమాజు గల వైశిష్ట్యం మహా గొప్పది. దీనిని గురించే దాసుడు రేపు ప్రళయ దినాన తొలూత ప్రశించబడతాడు. విశ్వాసానికి అవిశ్వాసానికి మధ్య గీటురాయి. షహాదహ్ పలికిన ప్రతి ముస్లిం మీద అల్లాహ్ అయిదు పూటల నమాజును విధిగావించాడు. ఈ ప్రార్థనా విధానంలో గొప్ప సమయపాన శిక్షణ దాగుంది. నమాజును దాని నిర్ణీత సమయంలో, ప్రవక్త (స) ముస్లింలకు నేర్పిన విధానంలో పూర్తి చేయడం ప్రతి ముస్లిం మీద తప్పనిసరి విధి.







సమాజు ద్వారా మనిషి తన ప్రభువుతో తన బంధాన్ని బల పర్చుకుంటాడు. ఆయన అమేయ అనుగ్రహాలకిగాను నిండు హృదయంతో కృతజ్ఞతలు చెల్లించుకుంటాడు. ఆయన్ను స్తుతిస్తాడు, ఆయనతో తన గోడను చెప్పుకుంటాడు, తన బాధల్ని ఆయనతో పంచుకుంటాడు, తనకు సహాయ హస్తం అందించమని దీనాతిదీనంగా వేడుకుంటాడు. తనకు కావాల్సిన రక్షణను అనుగ్రహించమని, మార్గదర్శకత్వం వహించమని ప్రాధేయపడతాడు.

సమాజు దాసుణ్ణి తన సృష్టికర్తతో రోజుకి అయిదు సార్లు అనుసంధానించే అద్భుత విధానం. తద్వారా దాసుడు మానసిక ఉల్లాసాన్ని, శాంతిని, ఆత్మ బలాన్ని, ఆత్మానందాన్ని పొందుతాడు. ఫలితంగా అతని జీవితం చరమాంకం వరకు సంతులతను కలిగి ఉంటుంది. అయిదు పూటలా సమాజు చదవటానికి 30 నిమిషాల నుండి 40 నిమిషాల వరకు సమయం పడుతుంది అంతే. అది కూడా ఒకే సమయంలో కాదు, దివారాత్రుల్లోని వివిధ వేళల్లో..

మనిషి దేహం మరియు ఆత్మల మేలిమి కలయిక. దేహావసరాలు దేహానికుంటాయి – రోజుకి రెండు మూడు సార్లు ఆహారాన్ని తీసుకోవాలి. విశ్రాంతి వేళలు, నిద్ర వేళలు కలుపుకుంటే చాలా సమయమే పడుతుంది. దీనికి భిన్నంగా చాలా తక్కువ సమయంలో చేయపడే సమాజు మనిషికి ఆత్మశాంతి, మానసిక స్థిరత్వాన్ని ప్రసాదిస్తుంది.

దాసుడు తన ప్రభువుని రోజుకి అయిదు సార్లు వేడుకోవడమనేది ఒక్క ఇస్లాం ధర్మంలో మాత్రమే జరుగుతుంది. తన ప్రభువు ఘనకీర్తిని కొనియాడుతూ, ఆయన ఆదేశానికి శిరసా వహిస్తూ సుబ్హాన రబ్బియల్ ఆలా అని నెలకు నుదురును ఆనిస్తాడు దాసుడు.

3 జకాత్



★ కొన్ని ప్రత్యేక వస్తువుల మీద అల్లాహ్ జకాత్ విధిగా చేశాడు, వాటిలో డబ్బు ఒకటి. నిర్ణీత గడువు, మరియు పరిమితికి చేరుకున్న డబ్బు మీద 2.5 శాతం జకాత్ ఉంటుంది. అది మనిషి మౌలిక అవసరానికి మించిన ధనం. నిర్ణీత గడువు అంటే, పూర్తి ఏడాది గడవాలి.

★ జకాత్ సొమ్ము నిరుపేదలకు, అభాగ్యులకు, అవసరార్థులకు, అగత్యపరులకు, ఇవ్వబడుతుంది, వారి వద్ద కొంత సొమ్ము ఉంటుంది కానీ అది వారి అవసరాలకు సరిపోదు. జకాత్ అగత్యపరులకు, ఆత్మాభిమానులైన నిరుపేదలకు, వాటిని వసూలుచేసే ఉద్యోగుల కోసం, హృదయాలు చూరగొనడానికి, బానిసల విముక్తికి, వారి విడుదలకు, రుణగ్రస్తుల రుణభారం తగ్గించడానికి, అల్లాహ్ మార్గంలో వినియోగించడానికి, ఇంటికి క్షేమంగా చేరేంతటి ధన అవసరం ఉన్న (నిర్ధనులైన) బాటసారులకు మాత్రమే కేటాయించబడింది.

★ జకాత్ ధన పరమైన ఆరాధన. అల్లాహ్ తన దాసులపై దీన్ని విధిగావించాడు. తద్వారా అల్లాహ్ వారి హృద్యల్లోని ధన మోహాన్ని, ప్రాపంచిలక వ్యామోహాన్ని, పిసినారితనాన్ని ప్రక్షాళించదలచాడు. అదే సమయంలో – నిరుపేదల్లో – ధనికుల పట్ల ఉండే అసూయ, అసహ్యాన్ని, అసహనాన్ని అల్లాహ్ దూరం చేయదలిచాడు. ధనిక – పేద వర్గాల మధ్య పరస్పర పరోపకార భావం, సహాకార భావం, స్నేహశీలత, శ్రేయోభిలాష చిగురించి – ఒక ఆరోగ్య సమాజానికి కావాల్సిన ఆర్థిక సహాయ ఏర్పాటును అల్లాహ్ జకాత్ ద్వారా పూర్తి చేయదలచాడు. ఆ రకంగా ఒక వ్యక్తి లేదా కొందరు వ్యక్తుల దగ్గర మాత్రమే ధన వికేంద్రీకరణ జరగకుండా కట్టుదిట్టమైన శాసనాన్ని అమలు పర్చాలని ఆదేశించాడు. అవసరం తీరిన వ్యక్తి నుండి అవసరం ఉన్న వ్యక్తికీ దానం అంది ఆర్థిక న్యాయం, సామాజిక న్యాయం సిద్ధించాలన్నదే అసలు ఉద్దేశ్యం.

★ జకాత్ నిబంధనలు, అది తప్పనిసరి అయిన వస్తుసామగ్రి, దానిని పంపిణీ చేసే విధానాన్ని ఇస్లామీయ ఆర్థిక శాస్త్ర పుస్తకాల అధ్యాయనం ద్వారా మరింత విస్తృతంగా తెలుసుకోవచ్చు.

(కనుక మీరు దైవధర్మంపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించి) నమాజ్ (ప్రార్థనా) వ్యవస్థ నెలకొల్పండి. (పేదల ఆర్థిక హక్కయిన) జకాత్ చెల్లిస్తూ ఉండండి. మీ పరలోక శ్రేయస్సు కోసం మీరు ఏ సత్కార్యం చేసినా అది దేవుని వద్ద మీకు లభిస్తుంది. మీరు చేస్తున్న పనులన్నిటినీ అల్లాహ్ గమనిస్తూనే ఉన్నాడు. (అల్-బఖరహ్: 110)

4 రమజాను ఉపవాసాలు



★ గత ప్రవక్తల అనుయాయులకు ఏవిధంగా ఉపవాసాలు విధించ బడ్డాయో అదేవిధంగా ముస్లింలకు కూడా ఉపవాసాలు విధిగావించి బడ్డాయి. ఫర్జ్ ఉపవాసాలు రమజాను మాసంలో పాటించ బడతాయి. ఈ మాసంలోనే ఖుర్ఆన్ గ్రంథం అవతరింపజేయబడింది. ఉపవాసి ఫజ్ర్ సాదిఖ్ మొదలు సూర్యాస్తమయం వరకు, ఆహారపానీయాలకు, దాంపత్య సుఖానికి దూరంగా ఉంటాడు.

చాంద్రమాన నెలలు	
1	ముహర్రమ్
2	సఫర్
3	రబీవుల్ అవ్వల్
4	రబీవుస్సానీ
5	జుమాదల్ ఊలా
6	జుమాదల్ ఉఖ్రా
7	రజబ్
8	షాబాన్
9	రమజాన్
10	షవ్వాల్
11	జుల్ ఖఅదహ్
12	జుల్ హజ్జహ్

★ ఉపావాస దీక్ష సమయంలో ఒక ముస్లిం – మరింత ఆధ్యాత్మిక చింతనతో, ఆత్మశుద్ధితో, ఆత్మపరిశీలనతో జీవిస్తాడు. అత్యధికంగా మంచి పనులు చేస్తాడు.

★ ఉపవాసంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. నేటి ఆధునిక సైన్స్ కూడా దీన్ని ధృవీకరించింది. ఉపవాసం ఉన్న వ్యక్తి తన కోరికలను, కామవాంఛను అదుపులో పెట్టుకోవడానికి, ఆత్మనిగ్రహాన్ని పెంచుకొని ఆధ్యాత్మికంగా తనను తాను మెరుగు పరుచుకోవడానికి ఉపవాసం సహకరిస్తుంది.

★ ఉపవాసం ఉన్న వ్యక్తి స్వయంగా ఆకలిదప్పులు భరిస్తాడు గనక అతనిలో దయాగుణం మామూలుకన్నా ఎక్కువగా ఉంటుంది. సంఘంలోని అగత్యపరుల అవసరాలు, సమాజంలో బడుగు బలహీన ప్రజల ఆకలి బాధలు అతనికి మరింత ఎక్కువగా తెలిసి వస్తాయి. కరువు కటకాలతో కకావికలం అవుతున్న కష్టజీవుల అగచాట్లు అర్థమవుతాయి గనక వారి అవసరాలు తీర్చాలన్న దీక్ష అతనిలో చోటు చేసుకుంటుంది. ఫలితంగా – విరివిరిగా దానధర్మాలు చేస్తాడు. బృందాలను ఏర్పచి బాధిత ప్రాంతాలను సందర్శించి సేవలు అందిస్తాడు.

‘ఎవరైతే ఈ గృహాన్ని సందర్శించి హజ్ చేస్తాడో (హజ్ మధ్య) అసభ్యంగా ప్రవర్తించటం, దైవాజ్ఞల్ని ఉల్లంఘించటం చెయ్యడో అతను అప్పుడే తల్లి కడుపున పుట్టిన స్థితిలో (పాపరహితుడై) తిరిగి వస్తాడు’.

(బుఖారీ, ముస్లిం)





5 హజ్జ్ (స్థోమత గలవారి కోసం)

★ ఇస్లాం మూలాధారాల్లోని అయిదవ మూలాధారం హజ్. శారీరక, ఆర్థిక స్థోమత కలిగి ఉండే స్వేచ్ఛాపరులైన ప్రతి స్త్రీపురుషునిపై జీవితంలో కనీసం ఒకసారి హజ్ చేయడం విధి. మనిషి తన జీవితంలో చేసే యాత్రల్లో మహోన్నత యాత్ర హజ్జ్. ఈ ప్రయాణం కేవలం అల్లాహ్ ప్రసన్నతను కోరుతూ ఆయన తనతో ప్రసన్నుడవ్వాలన్న సత్సంకల్పంతో చేస్తాడు.

★ ప్రతి సంవత్సరం ప్రపపంచ నలుమూలల నుండి – కాబా పవిత్ర గృహాన్ని ఉద్దేశించి హజ్జ్ విధిని నిర్వర్తించే ముస్లింల సంఖ్య – దాదాపు 30 లక్షలు. హజ్జ్ క్రియల్ని ముస్లింలు ఖుర్ఆన్ మరియు ప్రామాణిక హదీసుల నుండి గ్రహిస్తారు.

★ ప్రవక్త ఇబ్రాహీం దైవగృహానికి పునాదులు తీసి గోడలు నిర్మించారు అన్న విషయాన్ని ఖుర్ఆన్ ప్రస్తావించింది. ఈ గృహం ప్రజలందరి కోసం, హజ్జ్ చేయడానికి నిర్మించబడింది. భూ మండలం మీద కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించడానికి నిర్మించబడిన ఏకైక తౌహీద్ క్షేత్రం, విశ్వజనులందరికీ మార్గ దర్శక కేంద్రం కాబా గృహం.

★ ప్రవక్త ఇబ్రాహీం తన కుమారుడు ఇస్మాయీల్ (అ) వారి సహకారంతో కాబా గృహ గోడలను – దాదాపు నేడు కనబడుతున్న రూపంలో నిర్మించారు.

* జీవితంలో అనివార్యమయిన యదార్థం త్యాగమయితే, త్యాగానికి అనన్యమయిన ప్రతీక, అపూర్వమయిన దృష్టాంతం హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్). మానవ మనుగడ గాధ పైన చెరగని ముద్ర వేసిన గాధ ఆయనది. ప్రపంచంలో బహు దైవారాధన రకరకాల రూపం ధరించిన సమయం అది. ప్రజలు – నక్షత్రాలను, గ్రహాలను, సూర్యచంద్రుల్ని, చెట్లను, కొండల్ని పూజించేవారు. అలాంటి విపత్కర స్థితిలో ప్రవక్త ఇబ్రాహీం (అ) నిజమయిన జీవన విధానం దైవవిధేయతా వ్యవస్థ అని తెలుసు కున్నారు. దాన్ని బహిరంగంగా ప్రకటించారు. ఫలితంగా సామాజిక బహిష్కారానికి గురయ్యారు, ఏకిలల ఆగ్రహానికి లోనయ్యారు. అయినా నమ్ముకున్న సత్యం కోసం, ప్రాణత్యాగానికయినా సిద్ధమయ్యారు కాని వెనుకంజవేయలేదు. అగ్నిలో వేయాలని పాలకులు నిర్ణయించినా ఆయన విశ్వాసంలో



హజ్ అనేది ప్రపంచ నలుమూలాల నుండి మక్కా నగరానికి వెళ్లి లక్షలాది మంది ముస్లింలు చేసే గొప్ప సామూహిక ఆరాధన. వారు తమ భాషలు మరియు జాతులతో సంబంధం లేకుండా అల్లాహ్ ను ప్రార్థించడానికి, స్తుతించడానికి జుల్ –హిజ్జా తొమ్మిదవ తేదీన అరాఫత్ మైదానంలో సమావేశమవుతారు.

చలనం రాలేదు. సడలింపు రాలేదు. అంతేకాదు తాను నమ్ముకున్న ప్రభువు కూడా తన్ను పరీక్షించగోరినప్పుడు ఆ పరీక్షకూ వెరువలేదు. తన రెండవ భార్య హాజ్రత్ హాజరా (అ) మరియు పసికందు ఇస్మాయీల్ (అ)ను అల్లాహ్ ఆదేశం మేరకు ఎలాంటి చెట్టూ–ప్రాణి లేని నల్లని బండరాతి నేలలో వదిలి వచ్చారు. తన జ్యేష్ఠ పుత్రుడు ఇస్మాయీల్ (అలైహిస్సలామ్)ని జిబహ్ చేయాలని (తన కల ద్వారా గ్రహించిన) దైవాదేశమయినా – ఎంతో కాలం ఎదురు చూసిన తర్వాత లేక లేక పుట్టాడు తన పసిగుడ్డు అని తెలిసి కూడా విధేయతా శిరస్సును వంచారే తప్ప మారు పలుకలేదు. తనయుని త్యాగానికి సిద్ధమయ్యారు.

* కారుణ్య ప్రభువయిన అల్లాహ్ ఆయన త్యాగనిరతికి, దైవాజ్ఞ బద్ధతను ఎంతగానో కొనియాడుతూ హాజ్రత్ ఇస్మాయీల్ (అ) బలిదాన సంకల్పాన్ని స్వీకరించి ఆ బలిదానం జరగనివ్వలేదు. పరిహారం క్రింద ఒక పెద్ద బలిదానం ఇచ్చి ఆ బాలుడ్ని కాపాడాడు. తన భార్యాబిడ్డల్ని వదలి వచ్చిన ఎలాంటి చెట్టూ–పుట్టా లేని ఎడారి ప్రాంతాన్ని ప్రపంచ ప్రజల ఆకర్షణా కేంద్రంగా, ఆరాధన క్షేత్రంగా, సురక్షితమైన నగరంగా, శుభవంతమైన పట్టణంగా చేశాడు. ఎలాంటి చెట్టూ– ప్రాణి లేని నల్లరాతి నేలలో జమ్ జమ్ నీటి ఊట పెల్లుబికేలా చేశాడు.

* హజ్జ్ కి సంబంధినచిన అనేక క్రియలు ప్రవక్త ఇబ్రాహీం (అ) వారి పవిత్ర జీవితంతో ముడిపడి ఉన్నవే. (సఫా, మార్వాల మధ్య, జోరు నడక – సయీ, ఖుర్బానీ, జమరాత్ లపై కంకర్రాళ్ళు రువ్వడం మొదలైనవి).

మేము కాబా ఆలయాన్ని ప్రజల కోసం (ఆరాధనా) కేంద్రంగాను, శాంతి నిలయంగాను చేసి, ఇబ్రాహీం నిలబడిన చోటును ప్రార్థనా స్థలంగా చేసుకోవలసిందిగా ప్రజలను ఆదేశించాము. మరోవైపు "నా ఈ ఆలయాన్ని ప్రజలు ప్రదక్షిణ చేయడానికి, అందులో ధ్యానించడానికి, మోకరిల్లడానికి, సాష్టాంగపడటానికి పవిత్రంగా, పరిశుద్ధంగా ఉంచాల"ని ఇబ్రాహీంని, ఇస్మాయీల్‌ని కూడా ఆజ్ఞాపించాము. (అల్–బఖరహ్: 125)

ఇస్లామీయ అఖీదహ్



అల్లాహ్ ను విశ్వసించాలి

ఆయన విశ్వసించమని చెప్పిన వాటిని విశ్వసించాలి

ఆయన దూతలను

ఆయన (అవతరింపజేసిన) గ్రంథాలను

ఆయన పంపిన ప్రవక్తలను

పరలోక దినాన్ని

మంచీచెడుల విధివ్రాతను విశ్వసించాలి

ముఖ్యమైన ప్రయోజనాలు

విశ్వాసపు ఆరు స్తంభాలు





ఇస్లాం మూల ఆధారాలు

రెండు సాక్ష్యాలు	అల్లాహ్ తప్ప వేరొక నిజ ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని నీవు సాక్ష్యం పలకాలి
నమాజు	దివారాత్రుల్లో అయిదు పూటల నమాజు చేయడం
జకాత్	సంపదలో 2.5శాతం జకాత్ తీయడం, ఆ సంపద నిసాబ్ (నిర్ణీత స్థాయికి) చేరి ఉండాలి, దాని మీద ఏడాది గడిచి ఉండాలి. అలాగే జకాత్ కి సంబంధించి ఇతర రకాలు కూడా ఉన్నాయి.
ఉపవాసాలు	రమజాన్ నెలలో ఉపవాసం పాటించాలి. హిజ్రీ క్యాలెండర్ ప్రకారం అది 9వ నెల
హజ్జ్	స్థోమత గల వ్యక్తి జీవితంలో ఒక్కసారైనా పవిత్ర మక్కాలో హజ్జ్ చేయాలి.

ఆరాధన విధులు

ఇస్లాంలో ఆరాధన అంటే విశ్వాసం,
ఆచారం, ధ్రువీకరణ, అనుకరణ





అధ్యాయం
13

ఇస్లాంలో పవిత్రమైన విషయాలు


1 ఇస్లాంలో పవిత్ర స్థలాలు

★ పవిత్రం అనే పదం సాధారణంగా అన్ని మతాలలో ఉపయోగించబడుతుంది. అయితే ముస్లింలు ప్రజలను, భవనాలను, స్థలాలను లేదా మరేదైనా వస్తువును పవిత్రంగా భావించరు. కానీ వారు అల్లాహ్ మరియు ఆయన అప్రవక్త, వారికి ఆజ్ఞాపించిన వాటిని గౌరవిస్తారు. ఇస్లాంలో పవిత్రమైన ప్రతిదీ ఆరాధనతో ముడిపడి ఉంటుంది.

ఎవరు అల్లాహ్ నిర్ణయించిన ధార్మిక చిహ్నాలను గౌరవిస్తారో వారి హృదయాలలో ఇది దైవభీతికి నిదర్శనం అవుతుంది. (అల్–హజ్: 32)

* అల్ ఖుద్దూస్: ఇది అల్లాహ్ పవిత్ర నామాల్లోని ఒక నామం. పవిత్రుడు, పరిశుద్ధుడు, అన్ని లోపాలకు దోషాలకు అతీతుడు. సకల శుభ లక్షణ సంజాతుడు, సర్వ సద్గుణ విరాజితుడు. అందంలో, అధికార దర్పంతో ఆయన పరిపూర్ణుడు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) రుకూ, సజ్దాలో ఇలా అనే వారు: "సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్రూహ్"

* ఇస్లాంలో పవిత్ర స్థలాలు మూడు మస్జిద్లు. మక్కా పవిత్ర పట్టణంలోని మస్జిద్ హరామ్, మదీనాలో మస్జిద్ నబవీ, బైతుల్ మఖ్దిస్ లోని మస్జిద్ అక్సా.




మక్కాలోని మస్జిద్ హరామ్

★ భూమిపై ఉన్న ప్రజలు అల్లాహ్ ను మాత్రమే ఆరాధించడానికి నిర్మించబడిన మొదటి గృహం ఇది. అందుకే దీన్ని ప్రాచీన గృహం అని పిలుస్తారు. దీని మధ్యలో పవిత్ర కాబా ఉంది. దాని పునాదులను ఎత్తాల్సిందిగా అల్లాహ్ ప్రవక్త ఇబ్రాహీమ్ (అ) వారికి ఆజ్ఞాపించాడు.

★ ముస్లింలు భూమి నలుమూలల ఎక్కడ ఉన్నా, ఏ ప్రదేశంలో ఉన్నా వారి ప్రార్థనలలో ఇది వారి ఖిబ్లా – దిశగా ఉంటుంది.


★ మస్జిద్ హరామ్ లో ప్రార్థన చేయడం ఇతర ప్రదేశాలలో చేసే 100,000 – లక్ష ప్రార్థనలకు సమానమని ప్రవక్త (స) తెలియజేశారు.

★ ఉమ్రా లేదా హజ్జ్ కోసం ముస్లింలు సందర్శించే ఏకైక మస్జిద్ ఇది. హజ్జ్ ఉమ్రాల కోసం వెళ్లేవారు దీక్ష బూనుతారు. (పురుషులు ఇహ్రామ్ దుస్తులు ధరిస్తారు. మహిళలు వారి సహజ దుస్తులలోనే ఉంటారు).



మస్జిద్ నబవీ - ప్రవక్త (స) మస్జిద్

ప్రవక్త (స) క్రీ.శ. 622 సంవత్సరంలో వలస వెళ్లిన తర్వాత మదీనాలో ఖుబా మస్జిద్ నిర్మించిన తర్వాత తన ఇంటి పక్కనే నిర్మించిన మస్జిద్ ఇది. ఇది ముస్లింలను ఒకచోట చేర్చే కేంద్రం. ఈ మస్జిద్ నుండే ప్రజలకు అల్లాహ్ సందేశాన్ని తెలియజేయడానికి ప్రబోధన ప్రక్రియ ప్రారంభం అయ్యింది.




ఖైబర్ యుద్ధం తర్వాత ప్రవక్త (స) హిజ్రీ శకం 7వ సంవత్సరంలో మస్జిద్ నబవీని విస్తీర్ణ పర్చారు. ఆ తర్వాత హిజ్రీ శకం 17వ సంవత్సరంలో ఉమర్ బిన్ అల్-ఖత్తాబ్ (ర) పాలనలో మళ్ళీ విస్తీర్ణ పర్చారు. ఈ మస్జిద్ ను చరిత్రలో చాలాసార్లు విశాల పర్చడం జరిగింది. రెండు పవిత్ర మసీదుల సంరక్షకుడు, కింగ్ ఫహద్ బిన్ అబ్దుల్ అజీజ్ యొక్క విస్తరణ తర్వాత, ప్రవక్త యొక్క మసీదు యొక్క ప్రస్తుత వైశాల్యం 400,000 చదరపు మీటర్లు దాటింది

13 పవిత్ర విషయాలు


* పుణ్యఫలాపేక్షతో ప్రయాణం చేసే మూడు మస్జిద్ లలో ఇది ఒకటి. అబూ సయీద్ అల్-ఖుద్రీ ఉల్లేఖనం - దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు: "మూడు మస్జిద్‌లు తప్ప మరో దాని వైపు పుణ్యఫలాపేక్షతో వాహనాలను సిద్ధపరచరాదు. అవేమంటే – 1) మస్జిదె హరమ్ 2) మస్జిదె నబవీ 3) మస్జిదె అఖ్సా". (బుఖారీ)

★ "నా ఈ మస్జిద్‌లో నమాజు చేయటం – ఒక్క మస్జిదె హరమ్ తప్పించి – వేరితర మస్జిద్‌లలో చేసే వెయ్యి నమాజులకన్నా ఘనమైనది". (ముస్లిం)

★ అందులోనే రౌదా ఉంది "నా నివాస గృహానికి – (ఈ మస్జిద్‌లోని) నా వేదిక (మింబర్)కి మధ్య ఉన్న స్థలం స్వర్గ వనాలలోని ఒక వనం". (సహీహ్ బుఖారీ)



అల్–అక్సా మస్జిద్: ఖుద్స్ పట్టణం – జెరూసలేంలో ఉంది. ఒకే ఒక్క అల్లాహ్ ను ఆరాధించడానికి భూమిపై నిర్మించిన రెండవ మస్జిద్ ఇది. ముస్లింలకు వారి ప్రార్థనలో ఇది మొదటి ఖిబ్లా. దైవ ప్రవక్త (స) అక్కడ నుండే ఇస్రా సందర్భంగా పై ఆకాశాలకు ఎక్కి వెళ్లారు.



చిత్రంలో ఉన్న ఖుద్స్ పట్టణం – జెరూసలేంలోని అల్–అక్సా మస్జిద్ లోపల ఒక బండరాయి ఉంది. దీనిని ఉమవీ ఖలీఫా అబ్దుల్ –మలిక్ బిన్ మర్వాన్ (క్రీ. శ. 588–692) మధ్య కాలంలో నిర్మించారు. ఇస్రా, మెరాజ్ రాత్రి ప్రవక్త (స) ఇక్కడి నుండే ఆరోహణ చేసినట్లు నమ్ముతారు.

2 శుభవంతమైన ఘనమైన రోజులు

1 - రమజాన్ పవిత్ర మాసం

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: రమజాన్ ఖుర్ఆన్ అవతరించిన నెల. ఈ గ్రంథం మానవాళికి మార్గదర్శిని. ఇందులో రుజుమార్గం తెలిపే, సత్యాసత్యాలను, మంచీచెడులను వేరుపరచి చూపే స్పష్టమైన బోధనలు ఉన్నాయి, కనుక ఇకనుండి మీలో రమజాన్ నెలను పొందేవారు ఆ నెలంతా విధిగా ఉపవాసం పాటించాలి. అయితే రోగగ్రస్తులు, ప్రయాణీకులు (తప్పిపోయిన) ఉపవాసాలను ఇతర దినాలలో పాటించి (ఆ సంఖ్యను) పూర్తి చేయాలి. అల్లాహ్ మీకు సౌలభ్యం చేకూర్చదలిచాడుగాని, మిమ్మల్ని ఇబ్బంది పాల్జేయాలని భావించడంలేదు. మీరు ఉపవాసాల సంఖ్యను పూర్తి చేసుకోవడానికి, అల్లాహ్ మీకు సన్మార్గం చూపినందుకు ఆయన ఔన్నత్యాన్ని కొనియాడటానికి, ఆయనకు కృతజ్ఞులయి ఉండటానికిగాను ఈ సౌలభ్యం ప్రసాదించాడు. (అల్-బఖరహ్: 185)

★ రమజాను మాసం – అది ఉపవాసాల మాసం. రాత్రి జాగారం చేసి ప్రార్థనలు చేసే మాసం. ఖుర్ఆన్ పారాయణం అత్యధికంగా చేసే మాసం. నరకాగ్ని నుండి ముక్తి పొందే మాసం. అది దానధర్మాల మాసం. పవిత్ర ప్రవర్తనా నియమావళుల మాసం. ఈ మాసంలో స్వర్గపు ద్వారాలు తెరువబడతాయి. నరకపు ద్వారాలు మూసివేయబడతాయి. ఈ మాసంలో పుణ్యాలు ఎన్నో రెట్లు పెంచి ఇవ్వబడతాయి. ఈ మాసంలోని ఘనమైన రేయి (లైలతుల్ ఖద్ర్) లో ఖుర్ఆన్ గ్రంథం అవతరించింది.

★ మహనీయ ముహమ్మద్ (స) ఇలా అన్నారు: "ఎవరయితే విశ్వాసం మరియు పుణ్య ఫలాపేక్షతో రమజాను ఉపవాసాలు పాటిస్తారో వారి గత పాపాలన్నీ మన్నించ బడతాయి". (బుఖారీ) విశ్వాసుల మాత హజ్రత్ ఆయిషా (ర.అ) గారి కథనం ప్రకారం-"చివరి దశకం ప్రారంభమవగానే ప్రవక్త (స) నడుం బింగించేవారు. రాత్ర మేల్కొనేవారు, ఇంటిల్లిపాదిని మేల్కొలిపే వారు". (బుఖారీ)

★ ఈ మాసంలోని చివరి పది రోజుల్లో చేసే పనుల్లో ముఖ్యమైనది – లైలతుల్ ఖద్ర్ అన్వేషణ. ఎతికాఫ్, అల్లాహ్ నామ స్మరణ, దుఆ., దానధర్మాలు.

2 - లైలతుల్ ఖద్ర్

★ అల్లాహ్ ఈ రాత్రికి ప్రసాదించిన ఘనత ఏమిటంటే, దైవ

గ్రంథాలన్నింటిలోకెల్లా మహోత్కృష్ట గ్రంథమైన ఖుర్ఆన్ ను అవతరింపజేశాడు. అది అంతిమ దైవగ్రంథం. అందులో లైలతుల్ ఖద్ర్ గురించి ప్రస్తావించే ఒక పూర్తి సూరాను – అధ్యాయాన్ని ప్రత్యేకించాడు.

విషయస్పష్టత కలిగిన ఈ గ్రంథం సాక్షి! మేము మానవుల్ని హెచ్చరించే ఉద్దేశ్యంతో దీన్ని ఒక శుభరాత్రిన అవతరింపజేశాము. మా నిర్ణయం ప్రకారం ప్రతి విషయంలోనూ వివేకవంతమైన ఉత్తర్వు జారీ అయ్యే రాత్రి ఇది.

(అద్–దుఖాన్: 2–1)

మేము దీన్ని ఘనతగల మహారాత్రిన అవతరింపజేశాం. ఘనతగల ఆరాత్రి ఏమిటో నీకేంతెలుసు? ఆ మహారాత్రి వేయినెలలకన్నా శ్రేష్ఠమైనది. ఆరాత్రి పరిశుద్ధాత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతి వ్యవహారానికి సంబంధించిన ఆజ్ఞలు తీసుకొని అవతరిస్తారు. అది ఉషోదయం దాకా పూర్తిగా శుభవంతమైన రాత్రి. (ఖద్ర్ : 5–1)

* ఈ రాత్రిలో చేసే ప్రార్థన వేయి మాసాలకన్నా ఘనతరమైనది. అంటే దాదాపు 83 సంవత్సరాలు. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) గారు చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ఉపదేశించారు: ఘనమైన రేయిని మీరు రమజాన్ మాసపు చివరి దశకంలోని బేసి రాత్రుల్లో అన్వేషించండి. (బుఖారీ)

హజ్రత్ అబూ హురైరా (ర) కథనం – దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు; ”విశ్వాసం మరియు పుణ్యఫలాపేక్షతో ఎవరయితే లైలతుల్ ఖద్ర్ ఖియామ్ చేస్తారో వారి గత పాపాలు మన్నించ బడ తాయి”. (బుఖారీ, ముస్లిం)



83 సంవత్సరాలకంటే
ఘనమైన రాత్రి.



3 - జుల్ హిజ్జ మాసపు తొలి పది రోజులు

జుల్ హిజ్జా మాసపు పది రోజులు	
1	జుల్ హిజ్జా
2	జుల్ హిజ్జా
3	జుల్ హిజ్జా
4	జుల్ హిజ్జా
5	జుల్ హిజ్జా
6	జుల్ హిజ్జా
7	జుల్ హిజ్జా
8	జుల్ హిజ్జా
9	జుల్ హిజ్జా
10	జుల్ హిజ్జా

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఉల్లేఖనం దైవ ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు; జుల్ హిజ్జ నెలలోని ప్రథమ దశకంలో చేసిన పుణ్య కార్యాలు అల్లాహ్‌కు అన్నిటికన్నా ఎక్కువ ప్రియమైనవి, ఆఖరికి దైవ మార్గంలోజరిపిన పోరాటం కూడా దీనంతగా ప్రియమైనది కాదు. అయితే మనిషి తన ధన, ప్రాణాలు పణంగా పెట్టి అమరగతినొందే పోరాటం సంగతి వేరు" (బుఖారీ)

ఈ పది రాత్రులలో అరాఫత్ దినం మరియు హజ్ ప్రధాన రోజు ఖుర్బానీ దినం ఉన్నాయి. హజ్జ్ యాత్రికులు ప్రవక్త ఇబ్రాహీమ్ (అ) సంప్రదాయాన్ని అనుసరించి తమ ప్రభువుకు ఖుర్బానీ సమర్పించే రోజు. ఈ పది రోజుల్లోనే హాజీలు – ముఖ్యమైన హజ్జ్ క్రియలు నిర్వర్తిస్తారు. పెద్ద మరియు మధ్య జమరాత్ల పై కంకర్రాళ్ళు రువ్వడం, శిరోముండనం లేదా తల వెంట్రుకలు కత్తిరించడం, తవాఫ్ ఇఫాజ చేయడం మొదలయినవి.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ఉషోదయం సాక్షిగా! పది రాత్రుల సాక్షిగా!". (అల్ ఫజ్ర్:2–1)

'పది రాత్రులు' అంటే జుల్ హిజ్జ నెలలోని మొదట పది రాత్రులని అత్యధిక మంది ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు.



4 - అరఫా మహానాడు

★ జుల్ హిజ్జా మాసపు తొమ్మిదో తేదీని 'అరఫా రోజు' అని పిలుస్తారు. ఆ రోజు హజ్ యాత్రికులందరూ అరఫాత్ మైదానంలో ఆగుతారు. కనుక ఆ రోజును 'అరఫాత్ రోజు' గా వ్యవహరిస్తారు. ఆ విధంగా అరఫాత్ మైదానంలో ఆగటమనేది హజ్ అర్కానులన్నిటిలోనూ అత్యంత ప్రధానమైనది. దాన్ని నిర్వర్తించకపోతే హజ్జ్ నెరవేరదు.

★ ఇది వార్షిక సమావేశం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అరాఫత్ ప్రాంతంలో దాని సరిహద్దులను నిర్ణయించాడు అరఫాలో విడది సమయం ఉదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉంటుంది. నేల నాలుగు చెరగుల నుంచీ అశేష జనవాహిని హజ్ విధిని నెరవేర్చే సంకల్పంతో తరలి వస్తోంది. అల్లాహ్ తన ప్రత్యేక దయతో, క్షమాభిక్షతో వారిని కటాక్షిస్తాడు.

★ దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అరఫా దినమే అసలు హజ్జ్. (తిర్మిజీ) హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అల్లాహ్ తన దాసులకు అరఫా రోజు (అంటే జుల్ హిజ్జా మాసపు తొమ్మిదవ తేదీన) నరకాగ్ని నుండి విముక్తిని ప్రసాదించినంతగా మరే రోజులోనూ ప్రసాదించడు. (ముస్లిం)

★ దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు: అరఫా రోజున చేసే దుఆ అన్నిటికంటే ఉత్తమమైనది. అరఫా రోజున నేను మరియు ఇతర ప్రవక్తలు పలికిన ఉత్తమ పదాలు – లా ఇలాహ ఇల్లల్లాహు వహదహు లా షరీక లహు లహుల్ ముల్కు వ లహుల్ హందు వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్. (తిర్మిజీ)

★ అరఫా రోజున ధర్మం పరిపూర్ణం అయింది అన్న ఆయతు అవతరించింది. ఈ ఆయతు గురించి యూదులు ఈర్ష్య పడుతూ చెప్పిన మాట– ఇలాంటి ఒక ఆయతు మా గ్రంథంలో గనక అవరించి ఉంటే – దాని అవతరణ దినాన్ని ఒక ఉత్సవంలా జరుపుకునేవాళ్ళము. నేనీ రోజు మీకోసం మీ ధర్మాన్ని (సమగ్ర జీవన వ్యవస్థగా) పరిపూర్ణం చేశాను. మీ కోసం నా అనుగ్రహాన్ని పూర్తిగా నెరవేర్చాను. మీ శ్రేయస్సు కోసం ఇస్లాంను మీ జీవనధర్మంగా ఆమోదించాను. (అల్–మాయిదహ్: 03) ఇది విని హజ్రత్ ఉమర్ (ర) ఇలా అన్నారు: ఈ ఆయతు ఎక్కడ ఎప్పుడు అవతరించిందో నాకు బాగా తెలుసు. అప్పుడు దైవ ప్రవక్త (స) అరఫాలో విడది చేసి ఉన్నారు. (తిర్మిజీ)

హజ్ యాత్రికులు ఆ రోజున ప్రార్థనలు, సంకీర్తనల్లో నిమగ్నులై ఉంటారు. ఆనాడు వారికి అదే గొప్ప ఆరాధనగా పరిగణించబడుతుంది. కనుక వారు ఆరోజు ఉపవాసం పాటించటం అభిలషణీయం కాదు. కాని హజ్ యాత్రలో పాల్గొనని వారికి మాత్రం ఆరోజు ఉపవాసం పాటిస్తే గొప్ప ప్రతిఫలం లభిస్తుంది. ఆ ఒక్క ఉపవాసం రెండేళ్ళ పాపాలను తుడిచి పెట్టేస్తుంది.

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ను అరఫా నాటి ఉపవాసం గురించి విచారించటం జరిగింది. అందుకాయన సమాధానమిస్తూ, "అది క్రితం యేడు మరియు వచ్చేయేటి పాపాలన్నిటినీ (చిన్న పాపాలు) తుడిచి పెట్టేస్తుంది" అని వివరించారు. (సహీహ్ ముస్లిం)

5 - ఆషూరా రోజు

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నగరానికి వలస వచ్చిన తరువాత యూదులు కూడా ఆషూరా రోజు ఉపవాసం పాటించడాన్ని చూసి, వారిని అడిగితే వారు చెప్పారు: 'ఈ రోజు సుదినం. ఈ దినమే అల్లాహ్ ఇస్రాయీల్ సంతతిని వారి శత్రువుల బారి నుండి విముక్తి కలిగించాడు. అందుకు హజ్రత్ మూసా అలైహిస్సలాం ఈ రోజు ఉపవాసం పాటించారు'. అప్పుడు ప్రవక్త ఇలా ప్రవచించారు: "మూసా అనుకరణ హక్కు మాకు మీకంటే ఎక్కువ ఉంది". ఆ తరువాత ప్రవక్త ఉపవాసం పాటించారు, తమ సహచరులకు దీని ఆదేశమిచ్చారు. (బుఖారి, ముస్లిం).

6 - జుమా రోజు

★ హజ్రత్ అబూహురైరా (రదియల్లాహు అన్హు) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధంగా ప్రవచించారు:"సూర్యుడు ఉదయించే దినాల్లో అన్నిటికంటే శ్రేష్టమైనది జుమా రోజు. ఆ రోజున ఆదం పుట్టించబడ్డారు. ఆ రోజునే స్వర్గంలోకి ప్రవేశింపజేయడం జరిగింది. అదే రోజున అక్కడి నుండి బహిష్కరించ బడ్డారు." (ముస్లిం)

★ దైవప్రవక్త (స) శుక్రవారం గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు: "శుక్రవారం రోజు ఓ సమయం ఉంది. అందులో నమాజ్ చదివాక ముస్లిం చేసే దుఆ అల్లాహ్ యందు ఆమోదం పొందుతుంది." దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఆ సమయం ఎంత చిన్నగా ఉంటుందో తమ చేతితో చూపించారు.(సహీహ్ అల్ బుఖారీ)

★ జుమా రోజు ముస్లింలకు వారాంతరం పండుగ దినం. పురుషులు తప్పనిసరిగా మస్జిద్ కు వెళ్లి నమాజు చేయాలి. అల్లాహ్ ఆదేశాన్ని శిరసా వహిస్తూ, దైవప్రవక్త (స) వారి సంప్రదాయాన్ని అనుసరిస్తూ జుమా ప్రసంగం శ్రద్ధగా వినాలి. జుమా రోజు అనేక ముస్లిం దేశాలలో శెలవు దినం.

3 ఇస్లాంలో శుభ సమయాలు

* **అర్ధ రాత్రి సమయం:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: "అల్లాహ్ ప్రతి రోజు రాత్రి మూడొవ వంతు చివరి సమయం ఉండగా భూ ఆకాశానికి దిగి వస్తాడు, నన్ను వేడుకునే వారు ఎవరైనా ఉన్నారా? వారి మొరను నేను ఆలకిస్తాను. ఏమైె నా కోరుకున్నట్లయితే వారి కోరికను తీర్చుతాను, ఎవరైనా క్షమాపణ కోరితే వారిని క్షమిస్తాను" అని అంటాడు. ఈ పిలుపు ఫజ్ర్ సమయం అయ్యే వరకూ ఇవ్వబడుతూనే ఉంటుంది. (బుఖారీ

* **అజాన్ మరియు ఇఖామత్ సమయం:** హజ్రత్ అనస్ (రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): 'అజాన్ మరియు ఇఖామత్ల మధ్య చేయబడే ప్రార్ధన త్రోసిపుచ్చబడదు' అని అన్నారు. (తిర్మిజీ)

* **సజ్దా స్థితిలో:** ఈ స్థితిలో దుఆ స్వీకరించబడే అవకాశం ఎక్కువ ఉంటుంది. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు. మనిషి సాష్టాంగ ప్రణామ (సజ్జా) స్థితిలో తన ప్రభువుకు అత్యంత ఎక్కువగా దగ్గరవుతాడు. కనుక (ఆ స్థితిలో) ఎక్కువగా ప్రార్థనలు చేయండి. (ముస్లిం)రుకూ గురించి చెబుతూ ఆయన ఇలా అన్నారు; రుకూలో మీరు ప్రభువు ఘనతను కొనియాడండి. సజ్దాలో అత్యధికంగా దుఆ చేయండి. (ముస్లిం)

* **సజ్దా స్థితిలో:** హజ్రత్ అబూహురైరా (రజి)S కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి సాష్టాంగ ప్రణామ (సజ్జా) స్థితిలో తన ప్రభువుకు అత్యంత ఎక్కువగా దగ్గర వుతాడు. కనుక (ఆ స్థితిలో) ఎక్కువగా ప్రార్ధనలు చేయండి. (సహీహ్ ముస్లిం)

  వేరొక ఉల్లేఖనంలో ఆయన ఇలా అన్నారు; రోకోలో మీరు అలాహ్ ఘ్నుకీర్తిని కొనియాడండి, సజ్దాలో అత్యధికంగా దుఆ చేయండి (ముస్లిం)

★ జుమా రోజు ఇమామ్ మింబర్ (వేదిక) మీద కూర్చున్నది మొదలు నమాజు పూర్తి చేసే వరకు చేసే దుఆ స్వీకరించబడుతుంది. (బుఖారీ)

★ ప్రతి నమాజు చివర్లో సలామ్ చెప్పక ముందు చేసే దుఆ తప్పక స్వీకరించబడుతుంది. ప్రవక్త (స) తన అనుచరులకు తషహ్హుద్ నేర్పిన తర్వాత ఇలా అన్నారు: మీకు నచ్చిన దుఆ చేయండి. (బుఖారీ)

* **శుక్రవారం రోజు:** హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అస్టు) కథనం: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: "నిశ్చయంగా శుక్రవారం రోజున ఒక ఘడియ ఉన్నది ఆ ఘడియలో ఎవరైనా ముస్లిం సమాజు స్థితిలో అల్లాహ్ ను ఏదైనా వేడుకుంటే అల్లాహ్ అతని కోరికను కచ్చితంగా తీరుస్తాడు." ప్రవక్త (స) ఈ సంగతి చెబుతూ: "ఆ ఘడియ అతి స్వల్పంగా ఉంటుందని" చేత్తో సైగ చేశారు. (బుఖారీ)

★ అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: (ప్రవక్తా!) నా దాసులు నా గురించి అడిగితే నేను వారికి చేరువలోనే ఉన్నానని చెప్పు. మొర పెట్టుకునేవాడు నన్ను మొర పెట్టుకుంటున్నప్పుడు నేనతని మొరాలకించి, దానికి సమాధానం ఇస్తానని తెలియజెయ్యి. అయితే వారు నా సందేశాన్ని స్వీకరించి నాపట్ల పూర్తి విశ్వాసం కలిగివుండాలి. అప్పుడే వారు సన్మార్గం పొందగలరు. (అల్-బఖరహ్ : 186)

★ దీనత్వం ఉట్టి పడేలా దుఆ చేయాలని, అల్లాహ్ యెడల సద్భావన కలిగి చేయాలని ప్రవక్త (స) ఉపదేశించారు. అల్లాహ్ ప్రసన్నతే ధ్యేయంగా ఆయన్ను అత్యధికంగా స్తుతించాలి. దుఆను అల్లాహ్ ప్రశంస మరియు ప్రవక్త (స) మీద దరూద్ తో ప్రారంభించాలి. ఇవి దుఆ స్వీకరణకు కారకాలు.

★ దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: భూమి మీద ఉండే ఏ ముస్లిం అయినా అల్లాహ్ ను ఏదైనా ఇవ్వమని ప్రార్థిస్తే, అతను గనక పాపకార్యం కోసమో, బంధువిచ్ఛిత్తి కోసమో ప్రార్థించేవాడయి ఉండకపోతే. అల్లాహ్ అతని మొరను మూడు విధాలుగా పూర్తి చేస్తాడు. అతని మొరను ఆమోదించి అతనికి అతను అడిగింది ఇహలోకంలోనే ఇస్తాడు. లేదా దాన్ని పరలోకం కోసం ఎత్తి పెడతాడు. లేదా దానికి సమానమైన చెడును (బాధను) దేన్నయినా అతని నుండి దూరం చేస్తాడు. (ముస్నద్ అహ్మద్)

మీ ప్రభువు చెబుతున్నాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థన స్వీకరిస్తాను.

4 ఇస్లాంలో పండుగలు

ఇస్లాంలో రెండే రెండు పండుగలు ఉన్నాయి. అవి: 1) ఉపవాసాలు విరమించే పండుగ (ఈదుల్ ఫిత్ర్ – రమజాన్). ఇది ఇస్లామీయ నెల షవ్వాల్ మొదటి తేదీన జరుపబడుతుంది. 2)ఈద్ ఉల్ అజ్హా – బక్రీద్. ఇది ఇస్లామీయ నెల జుల్ హిజ్జా పదవ తేదీన జరుపబడుతుంది.

ఈదుల్ ఫిత్ర్: పవాసాలు విరమించే పండుగ. ఇది ఇస్లామీయ నెల షవ్వాల్ మొదటి తేదీన జరుపబడుతుంది. అరబ్బు దేశాల్లో రెండు మూడు రోజులు ఈ పండుగ జరుపుకుంటారు.

ఈదుల్ అజ్హా – (అజ్హా పండుగ): . ఇది ఇస్లామీయ నెల జుల్ హిజ్జా పదోవ తేదీన జరుపబడుతుంది. ఆ రోజు హజ్జ్ యాత్రికులు ఖుర్బానీ ఇస్తారు. పేదలకు మరియు అగత్యపరులకు పంచి పెడతారు. వారి హజ్ క్రియలను పూర్తి చేస్తారు. హజ్ యొక్క ప్రాథమిక స్తంభమైన అరాఫత్ లో విడది తర్వాత ఈ రోజు వస్తుంది. ముస్లింలు సాధారణంగా ఈ పండుగ నాలుగు రోజులు జరుపుకుంటారు. (ఖుర్బానీ దినం మరియు తష్రీక్ రోజులు).

❖ ❖ ❖

శుక్రవారం: ముస్లింలకు వారాంతర సెలవుదినం. పురుషులు తప్పనిసరిగా మస్జీద్ కు వెళ్లి శుక్రవారం ప్రార్థనలు చేయాలి. అల్లాహ్ ఆదేశాన్ని శిరసా వహిస్తూ, దైవ ప్రవక్త (స) వారి సంప్రదాయాన్ని అనుసరిస్తూ జుమా బయాను (ఖుత్బా) శ్రద్ధగా వినాలి. జుమా రోజు అనేక ముస్లిం దేశాలలో శెలవు దినం.


الله جل جلاله
الله

ఇస్లాం ధర్మ నిష్క్రమణం



అధ్యాయం 14

నేను ఇస్లాం ఎలా స్వీకరించాలి?

1 నేను ముస్లీమ్ అవ్వాలంటే ఏం చేయాలి?

ఒక వ్యక్తి ఎలాంటి ఒత్తిడి, బలవంతం లేకుండా ఈ సాక్ష్య వచనాలు మనసా, వాచా, కర్మణ – త్రికరణ శుద్ధితో పలికి ఇస్లాం ధర్మంలో ప్రవేశిస్తాడు.

అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్ వ అష్హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్

★ ఈ సాక్ష్య వచనాలను పలకడం ద్వారా ఒక వ్యక్తి ముస్లింగా పరిగణించబడతాడు. ఒక ముస్లిం అనుభవించే సకల హక్కులు అతనికి చెందుతాయి. అలాగే ఒక ముస్లిం మీద గల బాధ్యతలే అతనికి కూడా వర్తిస్తాయి. ఇస్లామీయ చిహ్నాలను గౌరవించడం అతనికి తప్పనిసరి అవుతుంది. అయిదు పూటల నమాజు, రమజాను ఉపవాసాలు, నిసాబ్ కు చేరుకుంటే జకాత్ చెల్లించడం, స్థోమత గల వ్యక్తి కాబా గృహాన్ని ఉద్దేశించి హజ్జ్ చేయడం. అలాగే, ఈ ధార్మిక చిహ్నాలను సజావుగా నిర్వర్తించేందుకు అవసరమైన ఆదేశ ఆదాబులను నేర్చుకోవడం తప్పనిసరి. ఉదాహరణకు – నమాజు షరతులు, అర్కానులు,ఉపవాసాన్ని భంగ పర్చే విషయాలు మొదలయినవి.

★ ఇస్లాం ధర్మంలో ప్రవేశించాలంటే తప్పనిసరిగా స్నానం చేయాల్సిన అవసరం లేదు. స్నానం చేయడం అభిలషణీయమైనది.

2 ఇస్లాం (స్వీకరణ) పూర్వపు పాపాలన్నిటినీ తుడిచి పెట్టేస్తుంది.

★ హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (ర) గారి కథనం – (ఒకానొక సమయంలో) అల్లాహ్ నా హృదయంలో ఇస్లాం పట్ల అభిమానం జనించేలా చేశాడు. అప్పుడు నేను దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, "మీ కుడిచేయి చాపండి, (ఇస్లాం స్వీకరిస్తానని) మీతో ప్రమాణం చేస్తాను" అని అన్నాను. ఆయన చేయి చాపగానే నా చేయి వెనక్కి తీసుకున్నాను. ఆయన (ఆశ్చర్యపోయి), "ఏమయింది అమ్ర్?" అని అడిగారు. "నేను ఒక షరతు పెట్టాలనుకుంటున్నాను" అన్నాను. "ఏం షరతు పెట్టాలనుకుంటున్నావు?" అని అడిగారాయన. "నా పాపాలన్నీ క్షమించబడాలి" అని చెప్పాను. దానికి దైవప్రవక్త (సల్లం) (చిరునవ్వు నవ్వి), "నీకు తెలియదా అమ్ర్?! ఇస్లాం (స్వీకరణ) పూర్వపు పాపాలన్నిటినీ తుడిచి పెట్టేస్తుంది. హిజ్రత్ (దైవమార్గం లో చేసే ప్రస్థానం) పూర్వపు పాపాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది. అలాగే హజ్ (కాబా యాత్ర) కూడా గతంలో జరిగిన పాపాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది" అని అన్నారు. (ముస్లిం)

★ హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (ర) గారి కథనంలోని మిగతా భాగం: నేను ఇస్లాం స్వీకరించి ఆయన చేతిమీద ప్రమాణం చేశాను. అప్పట్నుంచి నాకు దైవప్రవక్త కంటే ఎక్కువ ప్రియతములు, నా దృష్టిలో ఆయనకంటే గొప్పవారు మరెవరూ లేరు. ఆయన ఔన్నత్యపు గాంభీర్యత మూలంగా నేనాయన్ని పూర్తిగా చూడగలిగేవాణ్ణి కాను. ఎవరయినా ఆయన రూపు రేఖల్ని వర్ణించమని నాతో అంటే నేను వర్ణించలేను. అసలు నేనాయన్ని పూర్తిగా ఎన్నడూ చూడనేలేదు. నేను ఆ కాలంలోనే చనిపోయి ఉంటే నిశ్చయంగా స్వర్గవాసుల్లో చేరిపోయేవాణ్ణి. (ముస్లిం)

★ హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్తను "ప్రజల్లో అందరికన్నా ఆదరణీయుడు ఎవడు?" అని ప్రశ్నించడం జరిగింది. దానికి ఆయన "వారిలో అందరికన్నా ఎక్కువగా అల్లాహ్ కు భయపడుతూ ఉండేవాడు" అని సమాధానమిచ్చారు. అప్పుడు సహచరులు "ఓ దైవప్రవక్తా! మేమడుగుతున్నది దాని గురించి కాదు" అని విన్న వించుకున్నారు. అందుకు ఆయన "అలాగైతే యూసుఫ్ (అలైహి) (అందరి కన్నా శ్రేష్ఠులు). ఎందుకంటే ఆయన స్వయంగా ఒక దైవప్రవక్త. ఇంకా ఆయన తండ్రి, తాత కూడా దైవప్రవక్తలే. ముత్తాత కూడా దైవప్రవక్తే. అంతేకాదు ఆయన అల్లాహ్ స్నేహితుడు కూడాను" అని అన్నారు. సహచరులు మళ్ళీ "మేమడుగుతున్నది దీని గురించి కూడా కాదు" అన్నారు. అందుకు ఆయన "మరి మీరు నన్ను అరబ్బు వంశాల గురించి అడుగుతున్నారా ఏమిటి? (అలాగయితే వినండి!) అజ్ఞాన కాలంలో శ్రేష్ఠులుగా భావించబడిన వారు ఇస్లాంలోకి వచ్చిన తరువాత కూడా శ్రేష్ఠులుగానే ఉంటారు. (అంటే ఇస్లాం వ్యక్తుల ప్రాపంచిక పరువు ప్రతిష్ఠల్లో, అంతస్థుల్లో లోటు రానీయదు). కాకపోతే వారు ధర్మాన్ని అర్థం చేసుకున్నవారై ఉండాలి." (బుఖారీ– ముస్లిం)

★ దైవప్రవక్త ఇస్లాం ధర్మంలో ప్రవేశించిన ఎవరినీ తాను చేయలేకపోయిన గత ప్రార్థనలను తిరిగి – ఖజా చేయమని ఆజ్ఞాపించలేదు. అయితే, (అతను గతంలో ఒకరి మీద దౌర్జన్యం చేసి ఉంటే అది వేరే విషయం. దాని తాలూకు బాధ్యత అతను వహించాల్సిందే.) అంటే, అతని మీద అప్పుంటే – దాన్ని తప్పక తీర్చాలి. ఒకరి హక్కును కాజేసి ఉంటే, ఒకరి సొమ్మును స్వాహా చేసి ఉంటే హక్కుదారులకు తిరిగి ఇచ్చేయాలి. గతం తాలూకు సకల బాధ్యతలు నుండి అతను ఎంత తొందరగానయితే అంత తొందరగా బయట పడాలి.

3 మనం అల్లాహ్ ను నిజ దైవంగా నమ్మి, ఆయన సందేశాన్ని స్వీకరించిన తర్వాత ఆయన మనతో ఏమంటాడు?

విశ్వసించి సత్కార్యాలు చేసినవారికి వారి ప్రతి ఫలం పూర్తిగా లభిస్తుంది. దుర్మార్గుల్ని అల్లాహ్ ఎన్నటికీ ప్రేమించడు. (అల్-ఇమ్రాన్: 57)

షరీఅత్ చట్టాన్ని అమలు చేయాల్సిందిగా పవిత్ర ఖురాన్ విశ్వాసులకు పిలుపునిస్తుంది. అల్లాహ్ ఆజ్ఞలకు కట్టుబడి ఉండాలని, అల్లాహ్ నిషేధించిన వాటికి దూరంగా జరగాలని, ఆయన సందేశాన్ని ఇతర ప్రజల వరకు చేరవేయాలని ఉపదేశిస్తుంది. అలాగే, సర్వ శక్తిమంతుడైన అల్లాహ్ విశ్వాసులకు ఇహలోకంలో మరియు పరలోకంలో గొప్ప విజయాన్ని మరియు భూమ్యాకాశాలంత సువిశాలమైన స్వర్గాన్ని ప్రసాదిస్తాడు.

విశ్వాసులారా! (విశ్వప్రభువు సన్నిధిలో) మోకరిల్లండి, సాష్టాంగపడండి, (ఈ విధంగా) మీ ప్రభువును ఆరాధించండి, సత్కార్యాలు చేయండి; బహుశా మీరు కృతార్థులవుతారు. (మీ జీవితం సార్థకం అవుతుంది.) (అల్-హజ్: 77)

సత్యాన్ని విశ్వసించి, తదనుగుణంగా సత్కార్యాలు చేసేవారు స్వర్గవాసులవుతారు. స్వర్గంలోనే వారు కలకాలం ఉంటారు.

(అల్-బఖరహ్: 82)

ఒకవేళ ఆయన సందేశాన్ని నిరాకరించినట్లయితే అల్లాహ్ మనతో ఏమి చెబుతాడు?

* నమ్మని వారికి అల్లాహ్ గడువును ఇస్తాడు. జీవితంలో వారి వ్యవధి వారికి దక్కుతుంది. ఈ వ్యవధిలో వారు ఆటాపాటల్లో – వారికిష్టమైనట్టు జీవిస్తారు.

* అల్లాహ్ కారుణ్యం ప్రాపంచిక జీవితంలో విశ్వాసికి అవిశ్వాసికి, సకల చరాచరాలకు అందుతుంది. అల్లాహ్ వారికి జీవనోపాధిని కల్పిస్తాడు, వారి వ్యహారాలను చక్క బెడతాడు. అయితే, ఆయనను విశ్వసించి, విధేయత చూపే వారిపై తప్ప పరలోకంలో దయ చూపడు.

* పవిత్ర ఖురాన్ ప్రజలందరి కోసం పిలుపు కలిగి ఉండటం చూసి మీరు ఆశ్చర్య పోవచ్చు. సామాన్య ప్రజల కోసం ప్రత్యేక పిలుపులున్నాయి. గ్రంథ ప్రజల కోసం ప్రత్యేక పిలుపులున్నాయి. విశ్వాసుల కోసం ప్రత్యేక పిలుపులున్నాయి. అయితే అవిశ్వాసుల, ధర్మ ధిక్కారుల కోసం ఒకే ఒక్క పిలుపు ఉంది. అది కూడా పరలోకంలో – అప్పుడు అల్లాహ్ వారితో ఇలా అంటాడు:

"అవిశ్వాసులారా! ఈరోజు మీరు సాకులు చెప్పకండి. మీరెలాంటి కర్మలు చేసుకున్నారో అలాంటి ప్రతిఫలమే మీకివ్వబడుతోంది" అనంటాడు. (అత్–తహ్రీమ్: 7)

4 ధర్మంలో ఎలాంటి బలవంతం లేదు

ధర్మస్వీకరణలో ఎలాంటి బలవంతం, బలాత్కారాలు లేవు. సత్యం అసత్యం నుండి స్పష్టంగా వేరు చేయబడింది. కనుక ఇకనుండి మిథ్యాదైవాలను నిరాకరించి అల్లాహ్‌ను విశ్వసించిన వాడు ఎన్నటికీ ఏమాత్రం చెక్కుచెదరని దృఢమైన ఆశ్రయం పొందినట్లే. అల్లాహ్ సర్వం వింటాడు, సమస్తం తెలిసినవాడు. విశ్వసించినవారికి అల్లాహ్ యే సహాయకుడు, శ్రేయోభిలాషి. ఆయన వారిని చీకటి నుండి తీసి వెలుగులోకి ప్రవేశ పెడ్తాడు. సత్యాన్ని తిరస్కరించేవారికి పిశాచశక్తులే నేస్తాలు. వారిని ఈ పిశాచ శక్తులు వెలుగు నుండి తీసి చీకటిలోకి తీసికెళ్తాయి. వారే నరక వాసులు. నరకంలోనే వారు ఎల్లకాలం పడివుంటారు. (అల్-బఖరహ్: 257 ,256)





అజ్ఞాన కాలంలో
శ్రేష్ఠులుగా భావించ బడినవారు ఇస్లాంలోకి
వచ్చిన తరువాత కూడా శ్రేష్ఠులుగానే ఉంటారు.
కాకపోతే వారు ధర్మాన్ని అర్థం చేసుకునేవారై
ఉండాలి.” (బుఖారీ– ముస్లిం)

అధ్యాయం 15

వారు ఎందుకు ఇస్లాం స్వీకరించారు?

డాక్టర్ మోరిస్ బుకాయ్



మోరిస్ బుకాయ్ 1922లో ఫ్రాన్స్‌లో జన్మించాడు మరియు 1998లో మరణించాడు. ఆయన శస్త్రచికిత్సలో నైపుణ్యం కలిగిన ప్రసిద్ధ వైద్యుడు. ఆయన ఈజిప్ట్ యొక్క (ఫిరౌను) ఫారో యొక్క మమ్మీని అధ్యయనం చేసిన బృందానికి నాయకత్వం వహించాడు. ఫిరౌను ప్రవక్త ముసా (అ) వారిని వెంబడిస్తూ నీట మునిగి మరణించాడు. మమ్మీని పునరుద్ధరించడంపై దృష్టి సారించిన సమయంలో, బొకాయ్ ఫిరౌను మరణానికి కారణాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు, ప్రత్యేకించి అతని శరీరంలో మిగిలి ఉన్న ఉప్పు అవశేషాలు – అతను మునిగిపోవడం వల్ల మరణించినట్లు సూచించాయి. అలాగే అతని శరీరం చెక్కుచెదరకుండా ఉండేలా అతని శరీరాన్ని భద్రం చేసే ప్రక్రియ త్వరగా జరిగిందని కూడా స్పష్టమైంది!!

తౌరాత్ లో లేదా సువార్తలో లేని ఫిరౌను మరియు మూసా (అ) గాధ గురించి పవిత్ర ఖురాన్ ఖచ్చితమైన వివరాలతో ప్రస్తావించింది అని తెలుసుకున్నప్పుడు అతనికి ఆశ్చర్యం కలిగింది. అతను ఈ పవిత్ర వాక్యం వద్ద ఆగిపోయాడు: ఇప్పుడు నీవు భావితరాలకు గుణపాఠంగా మిగిలిపోవడానికి నీ శవాన్ని మాత్రమే మేము కాపాడుతాం' (అని సమాధానమివ్వబడింది). చాలామంది మా నిదర్శనాల విషయంలో అజాగ్రత్త, ఏమరుపాటులకు లోనైవున్నారు. (యూనుస్: 92–91)

మోరిస్ బుకాయ్ ఇస్లాం ధర్మాన్ని స్వీకరించిన తర్వాత, అతను "బైబిల్, ఖుర్‌ఆన్ అండ్ సైన్స్ ఇన్ జనరల్" అనే పుస్తకాన్ని వ్రాసాడు. 1976 సంవత్సరంలో విస్తృతంగా పంపిణీ చేయబడిన పుస్తకాలలో ఇది ఒకటి. .



యూసుఫ్- జోసెఫ్ ఎస్టేస్



* యూసుఫ్– జోసెఫ్ ఎస్టేస్ 1944లో అమెరికాలోని క్లీవ్‌ల్యాండ్‌లో ఒక సాంప్రాదాయ క్రైస్తవ కుటుంబంలో జన్మించాడు. ఆయన క్రైస్తవ మతం, శాస్త్రం మరియు సంగీతాన్ని అభ్యసించాడు. ఆయన తన ఇస్లాం స్వీకరణ గురించి ఇలా అన్నాడు: ఇది 1991 ప్రారంభంలో జరిగింది. నేను ఈజిప్టు పౌరుడైన మహమ్మద్ అబ్దుర్రహ్మాన్ అనే ముస్లిం వ్యక్తిని కలిశాను. మా నాన్న అతనితో కలిసి వ్యాపారం చేయడం ప్రారంభించినప్పటి విషయం. నా స్వభావం – నేను ప్రజలను క్రైస్తవ మతంలోకి మార్చాలని చూస్తూండే వాడిని. అయితే ఈ వ్యక్తి తన మతధర్మాన్ని పరిచయం చేసే విధానంతో నన్ను ఆశ్చర్యపరిచాడు. ముఖ్యంగా ఈసా (యేసు) ఆయనకు శాంతి కలుగుగాక! అల్లాహ్ తరపు నుండి వచ్చిన ఓ ప్రవక్త అని, ముస్లింలు ఆయన్ను విశ్వసిస్తున్నారని అతను నాతో ప్రస్తావించినప్పుడు నేను ఆశ్చర్యచకితుడినయ్యాను. అలాగే ఆయన పుట్టుక ఒక అద్భుతం అని, ఆయన "మసీహ్ దజ్జాల్"కు వ్యతిరేకంగా యుద్ధంలో విశ్వాసులకు మార్గదర్శిగిగా వ్యవహరించడానికి చివరి కాలంలో తిరిగి వస్తారని చెప్పినప్పుడు నేను సంభ్రమాశ్చర్యానికి గురయ్యాను.

* అప్పుడు నేను ఆ వ్యక్తిని ఖుర్‌ఆన్ గురించి మరియు 1,400 సంవత్సరాల తర్వాత దాని కాపీలు ఎన్ని ఉన్నాయని అడిగాను. వక్రీకరణలకు గురి కాకుండా అల్లాహ్ భద్రపరిచిన పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఒక్క కాపీ మాత్రమే ప్రపంచవ్యాప్తంగా ఉందని అతను నాతో అన్నాడు. ప్రపంచంలోని వివిధ దేశాల్లోని లక్షలాది మంది ముస్లింలు దానిని పూర్తిగా కంఠస్థం చేసి తమ హృదయ ఫలకం మీద ముద్రించుకొని ఉంటారు అని, ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ప్రవక్తతో అనుసంధానించే ప్రామాణిక పరంపర గొలుసు ఒకటున్నది అని... తెలుసుకొని నేను ఇంకా ఆశ్చర్యపోయాను! ఇది ఎలా సాధ్యం? అని నాలో నేను మధన పడసాగాను. పోల్చి చూస్తే, బైబిల్ యొక్క అసలు భాషలు మృత భాషలు, మరియు దాని అసలు ప్రతులు వందల సంవత్సరాల క్రితం కానరాకుండా పోయాయి. అలాంటిది ఈ రోజు వరకు పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ఒక్క అక్షరం పొల్లుపోకుండా ఎలా భద్రపరచడం సాధ్యమైంది? తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను.

* నేను ఇస్లాం గురించి నా భార్యతో మాట్లాడటం ప్రారంభించాను, ఇస్లాం గురించి ఆమెకున్నా యదార్థ సమాచారాన్ని విని మరింత ఆశ్చర్యానికి లోనయ్యాను. మరుసటి రోజు ఉదయం, నేను ఇద్దరు సాక్షుల ముందు నిలబడ్డాను, వారిలో ఒకరు ఇస్లాంలోకి మారిన మాజీ పాస్టర్, అంతకు ముందు అతను ఫాదర్ పీటర్ యాకూబ్ అని పిలువబడేవాడు. మరొక వ్యక్తి ముహమ్మద్ అబ్దుర్రహ్మాన్. నేను వారి సమక్షంలో నా సాక్ష్య వచనాన్ని ప్రకటించాను. కొన్ని నిమిషాల తర్వాత, నా భార్య ముందుకు వచ్చి ఇద్దరు సాక్షుల సమక్షంలో సాక్ష్యం చెప్పింది, దానికి నేను మూడో సాక్షిని.

యూసుఫ్ ఎస్టేస్ ఇస్లాం స్వీకరించడానికి కారణమైన సోదరుడు ముహమ్మద్ అబ్దుర్రహ్మాన్ ను అల్లాహ్ కరుణించుగాక! ఆయన నవంబర్ 2018 లో మరణించాడు.

డాక్టర్. మురాద్ విల్ఫ్రెడ్ హాఫ్మన్



డా. హాఫ్మన్ – అస్కాఫెన్‌బర్గ్ నగరంలో 1931లో జన్మించిన జర్మన్ పౌరుడు. ఆయన అమెరికాలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించాడు. జర్మనీలోని మ్యూనిచ్ విశ్వవిద్యాలయంలో తన చదువును పూర్తి చేశాడు. 1950లో న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందాడు. ఆయన 1987లో అల్జీరియాకు తన దేశ రాయబారిగా నియమితుడయ్యాడు, తర్వాత 1990లో మొరాకోకు, అక్కడ అయన నాలుగు సంవత్సరాలు పనిచేశాడు. ఈ మొత్తం జీవనయానంలో ఆయన అనేక అనుభవాలను గడించాడు. అనేక విసూత్న అనుభూతులను పొందాడు. అయన ఈ పరిశోధనా భరిత ప్రయాణమే చివరికి అయన ఇస్లాం ధర్మాన్ని స్వీకరించేలా చేసింది.

డాక్టర్ హాఫ్‌మన్ సత్యాన్ని చేరుకోవాలనే తపనపై గణనీయమైన ప్రభావాన్ని చూపిన అంశాలలో బహుశా క్రైస్తవ చరిత్ర మరియు సిద్ధాంతాల గురించి ఆయనకు గల ఖచ్చితమైన జ్ఞానం ఒకటి అని చెప్పొచ్చు యేసు క్రీస్తు యొక్క చారిత్రక సిద్ధాంతానికి బదులుగా సెయింట్ పౌలు ప్రవేశ పెట్టిన సిద్ధాంతాలను చర్చి స్వీకరించడం ఆయనను తీవ్ర కలతకు గురి చేసింది. అకారణంగా మనిషి "ఆది పాపం" బరువు క్రింద నలిగిపోవడం ఆయనకు కష్టంగా తోచింది.

పవిత్ర ఖుర్‌ఆన్ లోని ఈ వాక్యాన్ని చూసినప్పుడు డాక్టర్ హాఫ్‌మన్ తన ప్రశ్నలన్నింటికీ సమాధానాన్ని కనుగొన్నాడు. (అతనికి చెప్పు: పాప) భారం మోసేవాడెవడూ ఇతరుల (పాప) భారం మోయలేడు. (అన్–నజ్మ్: 38)

ఈ వచనం మనిషి నుండి "అసలు పాపం" యొక్క భారాన్ని ఎత్తివేస్తుంది అలాగే "పాస్టర్ల మధ్యవర్తిత్వం ద్వారా క్షమాపణ" కోరాలి అన్న నిబంధన బంధం నుండి అతన్ని విముక్తుణ్ణి చేస్తుంది. ఫలితంగా – ముస్లింలు మతపరమైన సోపానక్రమానికి దూరంగా ఉన్న ప్రపంచంలో నివసిస్తున్నారని ఆయన గ్రహించాడు. ఒక ముస్లిం ప్రార్థన చేసినప్పుడు, అతను యేసు లేదా మేరీ ద్వారా లేదా ఇతర ఫాదర్ ల – వంటి మధ్యవర్తుల ద్వారా ప్రార్థించడు, అతను నేరుగా అల్లాహ్ ను ప్రార్థిస్తాడు; అతను సంపూర స్వేచ్ఛ గల విశ్వాసి. మరి ఇస్లాం ఎలాంటి అస్పష్టతకు తావు లేని సుస్పష్ట మతధర్మం. హాఫ్‌మన్ ప్రకారం – ఒక ముస్లిం సంపూర స్వేచ్ఛ గల అద్భుత విశ్వాసి.

డా. మురాత్ హాఫ్మన్ 1980లో ఇస్లాం ధర్మాన్ని స్వీకరించాడు. తన అనేక పుస్తకాలు మరియు వ్యాసాలలో, ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ఇస్లాం చూపే పరిష్కార మార్గాల ప్రాముఖ్యతపై దృష్టి సారించాడు. అయన ఇస్లాం గురించి అనేక పుస్తకాలను వ్రాశాడు, ఆయన పుస్తకాల్లో – ఎ జర్నీ టు మక్కా మరియు ఇస్లాం ఈజ్ ది ఆల్టర్నటివ్ గ్రంథాలు ముఖ్యమైనవి.

గమనిక: హాఫ్‌మన్ ఇస్లామీయ కళలు మరియు చారిత్రక కట్టడాల ద్వారా ప్రభావితమ య్యానని, అవి చిత్రాలు లేదా విగ్రహాలపై ఆధారపడనివి అని, అయినా వాటి డిజైన్‌ల వైవిధ్యంతో ప్రపంచ ఖ్యాతి గడించాయని అభిప్రాయ పడ్డాడు.

డయామ్స్, ఫ్రెంచ్ ర్యాపర్

డయామస్ అనేది ఫ్రెంచ్ ర్యాపర్ మెలానీ జార్జియాడ్స్ యొక్క మారుపేరు, 1980లో జన్మించారు. ఆమె 1999–2009 మధ్య కాలంలో తన ర్యాప్ పాటలకు ప్రసిద్ధి చెందింది మరియు నాలుగు మిలియన్లకు పైగా రికార్డులను విక్రయించింది. డయామస్ సంపన్నురాలయింది. గానం అవార్డులను అనేకం గెలుచుకుంది. వాటిలో ముఖ్యమైనది – MTV యూరోప్ అవార్డు.

అయితే, ఈ విజయాలు ఆమెకు ఆనందాన్ని ఇవ్వలేదు, ఆమె చాలా సంవత్సరాలు నిరాశ నిస్పృహతో బాధ పడింది అనేక మందులు, మాత్రలు మరియు మత్తు మందులను తీసుకుంది, ఇది ఆమె పరిస్థితిని మరింత దిగజార్చింది, ముఖ్యంగా ఆమె ఒంటరిగా ఉన్నప్పుడు. డయామ్స్ తన పత్రికా ఇంటర్వ్యూలలో చెప్పింది. ఒకప్పుడు నేను నా స్నేహితులతో కలిసి ఉండేదానిని. – మేము కలిసి మాటామంతి జరుపుకునే సమయంలో తన ముస్లిం స్నేహితురాలు ఒకామె ప్రార్థన కోసం అనుమతి కోరి వెళ్లి నమాజు చేసి వచ్చేది. అప్పుడప్పుడు ఆమె నన్ను నా దీన స్థితిని చూసి – తనతోపాటు ప్రార్థన పాల్గొనాల్సిందిగా ప్రోత్సహించేది. అలా నేను ఆమె వెంట ప్రార్థన చేయడానికి సిద్ధమయ్యాను. అలా నేను నా నిజ సృష్టికర్త కోసం నా నుదిటిని నేలపై ఆనించాను. నేను అంతకు ముందెన్నడూ అనుభవించని ప్రశాంతత, నెమ్మదిని అనుభవిం చాను. ఇలా కొన్నాళ్ళు గడిచాయి. డయామ్స్ ఇస్లాం గురించి చదవడం ప్రారంభించింది. ఆమె ఈ అధ్యాయనం ఓ సుదీర్ఘ కాలంపాటు సాగింది. ఇస్లాం ధర్మం గురించి చదువుతూ ఆమె అనేక మార్లు ఓ వినూత్న అనుభూతికి, ఆత్మానందాన్ని లోన యింది. ఆమె విశ్వాసం మాధుర్యాన్ని ఆస్వాదించడంతోపాటు, తన సృష్టికర్తకు మరింత దగ్గరయింది. చివరికి ఆమె తోటి కళాకారుల, కళాపరిసరాల తీవ్రమైన వ్యతిరేకత మరియు ఆశ్చర్యానికి మధ్య 2008లో ఇస్లాం స్వీకరించింది.

సిల్వియా రొమానో - ఇటాలియన్ సహాయ కార్యకర్త

నవంబర్ 2018లో, ఇటాలియన్ సహాయ కార్యకర్త సిల్వియా రొమానో కెన్యాలో కిడ్నాప్ చేయబడింది. 18 నెలలు సోమాలియా బందీఖానాలో గడిపింది. కిడ్నాపర్ల నుండి హింసకు గానీ మరే హానికర ప్రవర్తనకుగానీ తాను ఎప్పుడూ గురికాలేదని, అయితే సోమాలియాలో అంతర్యుద్ధం కారణంగా కష్టమైన కాలాన్ని గడిపానని ఆమె చెప్పింది. తాను అక్కడ ఉన్నప్పుడు ప్రతిరోజూ ప్రార్థన కోసం ఇవ్వబడే అజాన్ విని చాల ప్రభావితమయ్యాను. ఇస్లాం గురించి తెలుసుకోవాలనే తపన నాలో ఎక్కువయ్యింది. ఇస్లాం ధర్మానికి సంబంధించిన పుస్తకాలు మరియు పవిత్ర ఖుర్ఆన్ కావాలని అడిగి తీసుకున్నాను.

సిల్వియా పవిత్ర ఖుర్ఆన్ను చాలాసార్లు చదివారు. దాని ద్వారా బాగా ప్రభావితమయ్యారు ఆమె హృదయం ఇస్లాం పట్ల ఆకర్షితమయింది. ధర్మస్వీకారం కోసం ఆమె హృదయ కవాటాలు తెరుచుకున్నాయి.

సిల్వియా మే 2020లో విడుదలైంది. ఇటలీకి తిరిగి వచ్చి – అందరి సమక్షంలోనే ఆమె ఇస్లాం ధర్మాన్ని స్వీకరించింది.



ఫ్రెంచ్ మహిళ సోఫీ పెట్రోనన్ (మర్యమ్)

సోఫీ పెట్రోనన్, పోషకాహార శాస్త్రాలలో స్పెషలైజేషన్ చేసిన ఫ్రెంచ్ వైద్యురాలు. ఆమె ఒక ఫ్రెంచ్ స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. పిల్లలకు సహాయం చేయడానికి రిపబ్లిక్ ఆఫ్ మాలీకి వెళ్లారు. ఆమె ముందు ఇతర మతస్థులను, నాస్తికులను క్రైస్తవులుగా మార్చడానికి పనిచేసేది. దురదృష్టవశాత్తు ఆమె 2016/24/12న ఒక సాయుధ గుంపుచే కిడ్నాప్ చేయబడి, నాలుగు సంవత్సరాలు నిర్బంధంలో ఉండవలసి వచ్చింది. అయితే అల్లాహ్ ఆమె కోసం ఇస్లాం మార్గాన్ని ఎన్నుకున్నాడు. అనేక దశలు దాటి చివరికి ఆమె ఇస్లాం స్వీకరించి తన పేరు మర్యమ్ గా మార్చుకుంది.

ఖుర్ఆన్ లో ఇలా ఉంది: ఒక విషయం మీకు నచ్చక పోవచ్చు. కాని అందులోనే మీ శ్రేయస్సు ఉండవచ్చు. అలాగే ఒక విషయం మీకు నచ్చవచ్చు. కాని అందులోనే మీకు హాని ఉండవచ్చు. (మంచీచెడులు) అల్లాహ్ కే బాగా తెలుసు, మీకు తెలియదు. (అల్–బఖరహ్: 216)

ఫ్రెంచ్ ప్రభుత్వం స్పందించి కిడ్నాపర్లు మరియు ఇతరులతో చర్చలు జరిపింది. సోఫీ పెట్రోనాన్‌ను విడిపించడానికి 13 మిలియన్ యూరోల విమోచన క్రయధనాన్ని వెచ్చించింది. శుక్రవారం 2020/09/10 నాడు, సోఫీ పారిస్ చేరుకున్నారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆమె కోసంఎదురు చూస్తున్నాడు. అక్కడకు వచ్చిన అందరిని దిగ్భ్రాంతికి గురి చేసిన అంశం – ఆమె ఇస్లాం ధర్మాన్ని స్వీకరించిందన్నది. తన పేరును మర్యమ్ గా మార్చుకుందన్నది. మర్యమ్ పెట్రోనన్ – బందిఖానాలో తను ఆధ్యాత్మిక అనుభూతికి పొందానని, నివసించడానికి తిరిగి మాలీకి వెళ్లే ఆలోచన ఉందని చెప్పింది.

ఫ్రాన్స్‌లోని ముస్లింల సంఖ్య ఆరు మిలియన్లు. ఫ్రెంచ్ మిలిటరీలో %3.5 మంది ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు. 1960వ సంవత్సరం నుండి ఇస్లాం ప్రపంచంలో రెండవ అతి పెద్ద మతంగా ఉంది.

ఫ్రెంచ్ వార్తాపత్రిక Le Monde, కొంతమంది ఫ్రెంచ్ ప్రజలు ఇస్లాంను స్వీకరించడానికి గల కారణాలను ప్రచురించింది. వారు ఆధ్యాత్మిక సాఫల్యత కోసం పరితపిస్తున్నారని క్లుప్తంగా పేర్కొంది. పందొమ్మిదవ శతాబ్దం నుండి ఫ్రాన్స్‌లో ఇస్లాం వ్యాప్తి చెందుతూ వస్తుందని వార్తాపత్రిక పేర్కొంది. మేధోపరమైన స్తబ్దత మరియు ఆధ్యాత్మిక శూన్యతతో సతమతమవు తున్న ఫ్రెంచ్ సమాజం ప్రాపంచిక భోగభాగ్యాలలో నిండా మునిగి తేలుతోంది. అలాంటి సమాజంలో ఇస్లాం ఓ కొత్త ఆత్మను ఊదుతూ ఉంది.


ఆల్బర్ట్ బొంగో (ఉమర్), గాబోన్ అధ్యక్షుడు



ఆల్బర్ట్ బొంగో 1967 నుండి 2009 వరకు గాబోన్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఉమర్ బొంగో 1967 నుండి 2009లో ఆయన మరణించే వరకు గాబోన్ అధ్యక్ష పదవిలో కొనసాగారు. అలా ప్రపంచంలోనే ఎక్కువ కాలం ఒక దేశాన్ని పరిపాలించిన ఘనత ఆయనకు దక్కింది.

ఆయన 1935లో జన్మించారు. 1958లో తన దేశం స్వాతంత్ర్యం పొందే వరకు ఆయన ఫ్రెంచ్ వైమానిక దళంలో పని చేసిన క్రైస్తవ తండ్రికి గల 12 మంది పిల్లలలో ఆయన చిన్నవాడు. ఆయన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో పనిచేశాడు, ఇది 1973లో ఇస్లాం ధర్మాన్ని స్వీకరించడానికి ప్రేరకం అయింది. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే, ఆయన ఏ దేశానికయితే అధ్యక్షుడో ఆ దేశంలో ముస్లింలు కేవలం %12 మాత్రమే ఉన్నారు.

ఆయన తన పేరును ఆల్బర్ట్ బెర్నార్డ్ బొంగో నుండి హాజీ ఒమర్ బొంగోగా మార్చుకున్నారు. ఆయన ఇస్లాం ధర్మాన్ని స్వీకరించడం మూలంగా దేశంలో ముస్లింల సంఖ్య గణనీయంగా పెరగడానికి దోహదపడింది. పాఠశాలలు, ఇస్లామీయ కేంద్రాలు, మసీదుల నిర్మాణాలు కూడా జోరందుకున్నాయి.





సైమన్ కొల్లిస్, సౌదీ అరేబియాలో బ్రిటిష్ రాయబారి



సైమన్ పాల్ కొల్లిస్ షెఫీల్డ్‌లోని కింగ్ ఎడ్వర్డ్ VII కళాశాలలో చదువుకున్న బ్రిటిష్ దౌత్యవేత్త.

(1967) – (1973) ఈ మధ్యకాలంలో ఆయన యునైటెడ్ కింగ్‌డమ్‌కు రాయబారి

(2005–2007) వరకు ఖతర్లో, మరియు (2007 – సిరియాలో, (2012) – (2014) ఇరాక్ లో uk రాయబారిగా సేవలందించారు.

చివరకు సౌదీ అరేబియాలో (2015 – 2020) వరకు రాయబారిగా కొనసాగారు.

ఆయన సౌదీ అరేబియాలో ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు. 2021వ సంవత్సరంలో హజ్ క్రియలను నిర్వర్తించారు. ఆ రకంగా – హజ్ చేసిన మొదటి బ్రిటిష్ రాయబారిగా ఆయన ఖ్యాతికెక్కారు.

ఆర్నాడ్ వాన్ డోర్న్ - డచ్ రాజకీయ నాయకుడు



అర్నోడ్ వాన్ డోర్న్, డచ్ పార్టీ వైస్–ఛైర్మెన్ (స్వేచ్ఛ కోసం) (ఇంగ్లీష్‌లో: PVV),

ఒక రకంగా చెప్పాలంటే, చాలా పార్టీలు, సంస్థలు ఇస్లాం మరియు ముస్లింలకు వ్యతిరేకంగా తీవ్రవాద భావాలు కలిగి ఉన్నవే. "ప్రవక్త ముహమ్మద్ (స) వారిని అవమానించే నిమిత్తం "ఫిత్నా" చిత్రాన్ని నిర్మించిన పార్టీ ఇదే.

అప్పట్లో – ఆర్నాడ్ , "ఫిత్నా" సినిమా కు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త కోపంతో కూడిన స్పందనను, ముస్లిం ప్రజాగ్రహాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఇస్లాం మరియు ప్రవక్త, ముహమ్మద్ (స) గురించి చదవడం ప్రారంభించారు. ఆపై ఆయన ఖుర్‌ఆన్ చదివారు – అవి అతన్ని చాలా ప్రాభావితం చేశాయి. ముఖ్యంగా సూరత్ అన్–నిసాలోని 36 నుండి 40 వచనాలు.


మీరు అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయనకు (దైవత్వంలో) ఎవరినీ సాటి కల్పించకండి. తల్లిదండ్రుల పట్ల సద్వర్తనంతో వ్యవహరించండి. బంధువులు, అనాథలు, నిరుపేదలతో మంచిగా మసలుకోండి. ఇరుగుపొరుగు బంధువులకు, పరిచయంలేని పొరుగువారికి, (మీ దైనందిన కార్యకలాపాలలో) తారసపడే మిత్రులకు, బాటసారులకు, మీ అధీనంలో వున్న బానిసలకు మేలు చేయండి. అల్లాహ్ అహంకారుల్ని, ప్రగల్భాలు పలికేవారిని ఎన్నటికీ ప్రేమించడు. (అన్–నిసా: 36)

ఆర్నాడ్ 2013 వ సంవత్సరంలో ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు. ప్రస్తుతం డచ్ నగరంలోని హేగ్‌లోని మునిసిపల్ కౌన్సిల్‌లో సభ్యుడుగా సేవలందిస్తున్నారు. అలాగే ఇస్లామీయ సిద్ధాంతాల మీద అతను స్థాపించిన యూనిటీ పార్టీ డైరెక్టర్ల బోర్డు ఛైర్మన్‌గా ఉన్నారు.

ప్రజలందరినీ ఉద్దేశించి అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

తెలుసుకోండి!

గ్రహించండి!, ఇహలోక జీవితం ఒక ఆట, తమాషా, బాహ్య పటాటోపం, పరస్పరం బడాయి చెప్పుకొని గర్వించడం, సంతానం, సిరిసంపదలలో ఒకర్నొకరు మించిపోవడానికి ప్రయత్నించడం తప్ప మరేమీ కాదు. ఐహిక జీవితాన్ని ఇలా పోల్చవచ్చు: వర్షంతో ఎదిగిన మొలకల్ని చూసి రైతులు సంబరపడిపోతారు. తర్వాత ఆ పొలం పంటకు వచ్చి ఎర్రబారడం కన్పిస్తుంది. ఆ తర్వాత తుప్పగా (గడ్డిపరకలుగా) మారిపోతుంది. అయితే పరలోకంలో (అవిశ్వాసుల కోసం) తీవ్రమైన యాతనలు, (విశ్వాసుల కోసం) అల్లాహ్ మన్నింపు – ఆయన ప్రసన్నతలు ఉంటాయి. ప్రపంచ జీవితం ఒక మాయ, భ్రాంతి తప్ప మరేమీ కాదు.
(అల్–హదీద్: 20)




మీ ప్రభువు మన్నింపు వైపు, భూమ్యాకాశాలంత విశాలమైన ఆ స్వర్గసీమ వైపు పోటీపడి పరుగెత్తండి. ఇది అల్లాహ్ అనుగ్రహం. ఆయన దాన్ని తాను తలచినవారికి ప్రసాదిస్తాడు. అల్లాహ్ గొప్ప అనుగ్రహశాలి.

(అల్–హదీద్: 21)

భూమిపైగాని లేదా మీపైగాని వచ్చిపడే ఏ ఆపదైనా దాన్ని సృష్టించడానికి పూర్వమే మేము దాన్ని గురించి గ్రంథంలో రాసి పెట్టాము. ఇలా చేయడం అల్లాహ్ కు చాలా తేలిక. మీ మీద ఏ ఆపద వచ్చినా మీరు బాధపడకుండా (సహనంతో) ఉండాలని, అల్లాహ్ మీకు ఏభాగ్యం అనుగ్రహించినా దాన్ని చూసుకొని మీరు మిడిసిపడకూడదని (ఆయన ఈ ఏర్పాటు చేశాడు). తమను తాము ఏదో గొప్పవాళ్ళమని భావించి విర్రవీగేవాళ్ళను అల్లాహ్ ఏమాత్రం ప్రేమించడు.

(అల్–హదీద్: 23–22)





మస్జిద్ సుల్తాన్ ఉమర్ సైపుద్దీన్ – ప్రోనై

అనుబంధాలు

1) ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గురించి సంక్షిప్త పరిచయం
2) తౌరాత్ మరియు బైబిల్లో ముహమ్మద్.
3) ఇస్లాం అధ్యయనం కోసం ముఖ్యమైన వెబ్‌సైట్‌లు మరియు సూచనలు.
4) ఇస్లాం ఒక చూపులో
(శీఘ్ర అవలోకనం మరియు సంక్షిప్త వివరణ).



1 ప్రవక్త (స) గురించి సంక్షిప్త పరిచయం

ప్రవక్త (స) మరియు ఆయన వంశం యొక్క సంక్షిప్త పరిచయం

పేరు	మహమ్మద్ (స)
తండ్రి పేరు	అబ్దుల్లా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (ఆయన వంశ వృక్షం ప్రవక్తల పితామహులైన ఇబ్రాహీమ్ (అ) గారి జేష్ఠ పుత్రులైన హాజ్రత్ ఇస్మాయీల్ (అ) గారితో వెళ్లి కలుస్తుంది).
కుటుంబ నామం	ఆయన అరేబియా ద్వీపకల్పంలో ఉన్నత స్థాయికి చెందిన తెగ బనూ హాషీమ్‌కు చెందినవారు.
పుట్టిన తేదీ	20 లేదా 22 ఏప్రిల్ (క్రీ.శ 9) .570 లేదా 12 రబీ అల్-అవ్వల్ - ఏనుగుల సంవత్సరం).
పుట్టిన ప్రదేశం	అరేబియా ద్వీపకల్పంలోని మక్కా నగరం (నేటి సౌదీ అరేబియా).
మరణించిన తేదీ	క్రీ.శ జూన్ 632 సంవత్సరం. (12 రబీ అల్-అవ్వల్, హిజ్రీ శకం 11 - అప్పుడు ఆయన వయస్సు సుమారు 63 సంవత్సరాలు)
మరణ స్థలం	మదీనా మునవ్వరహ్ - మక్కాకు ఉత్తరాన దాదాపు 400 కి.మీ

ఆయన (స) బాల్యం మరియు యవ్వనం

పుట్టినప్పటి నుండి 2 సంవత్సరాల వయస్సు వరకు	ఆయన పుట్టకముందే ఆయన తండ్రి మరణించాడు. ఆయన తల్లి ఆయన్ను ఆ సమయంలో అరబ్బుల ఆచారం ప్రకారం మక్కా వెలుపల హలీమా సాదియా అనే ఆయా వద్దకు పంపింది.
2 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వరకు	ఆయన తన తల్లి ఆమినాతో కలిసి జీవించారు. క్రీ.శ.576లో ఆమె మరణించారు.
6 సంవత్సరాల నుండి 8 సంవత్సరాల వరకు	ఆయన తాత అబ్దుల్ ముత్తలిబ్ గారి వాత్సల్య నీడలో ఆయన మరణించేంత వరకు ఉన్నారు.
8 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు	ఆయన తన బాబాయి అబూ తాలిబ్‌తో సంరక్షణలో ఆయన మరణించేంత వరకు ఉన్నారు. అబూ తాలిబ్ పది మంది పిల్లలకు తండ్రి.

ఆయన (స) విద్య

★ ముహమ్మద్ (స) నిరక్షరాస్యులు, చదవడం, వ్రాయడం ఆయనకు రాదు. అలాగే మక్కా వీడి ఆయన ఎక్కడా నివాసం ఏర్పరుచుకోలేదు.

★ ఆయన (స) నలభై ఏళ్ళకు చేరుకున్నప్పుడు – సర్వలోక ప్రభువు తరఫు నుండి వహీ ద్వారా పవిత్ర ఖుర్ఆన్ ఆయనకు ఇవ్వబడింది. దైవ దూత జిబ్రిల్ (అ) అల్లాహ్ వాక్యాలను తీసుకువచ్చారు. అలా బోధించిన వాక్యాలు ప్రవక్త ముహమ్మద్ (స) వారికి అలానే గుర్తుండిపోయేవి. తనకు అందిన సందేశాన్ని ఆయన ఒక్క అక్షరం కూడా పొల్లు పోకుండా ప్రజలకు చేరవేసేవారు.

★ ముహమ్మద్ (స) సూక్తులు మరియు బోధనలు ప్రవక్త (స) సున్నత్ పుస్తకాలు అని పిలవబడే వాటిలో సేకరించబడ్డాయి. అవి పవిత్ర ఖుర్ఆన్ వాక్యాలకు, పదం మరియు శైలి విషయంలో భిన్నంగా ఉంటాయి.

ఆయన (స) శ్రామిక జీవనం

బాల్యం నుండి 20 సంవత్సరాల వరకు	ఆయన (స) గొర్రెల కాపరిగా ఉన్నారు. తరువాత తన బాబాయి అబూ తాలిబ్‌తో కలిసి వ్యాపారం చేశారు. ఆయన మొదట తన బాబాయితో కలిసి వ్యాపారంలో పాల్గొన్నప్పుడు ఆయన వయస్సు 12 సంవత్సరాలు. పదహారేళ్ల ప్రాయంలో ''హిల్‌ఫుల్ ఫుజూల్'' అనే ఒక సంఘోద్ధరణ కార్యంలో పాల్గొన్నారు.
20 నుండి 40సంవత్సరాల వరకు	ఆయన (స) ఖదీజా బిన్త్ ఖువైలిద్ (ర.అ) అనే సంపన్న మహిళ సొమ్ముతో వ్యాపారం చేశారు. . ముహమ్మద్ (స) తన ఉత్తమ ప్రవర్తనతో సంఘంలోనే గొప్ప నిజాయితీకి, విశ్వసనీయతకు పెట్టింది పేరయ్యారు. ఆయన్ను ప్రజలు ఆయన పేరుతో కాకుండా, అమీన్ – సాదిక్ అని ప్రేమగా పిలిచేవారు.
40 నుండి 63 సంవత్సరాల వరకు	ఆయన (స) నలభై సంవత్సరాల వయస్సుకు (సుమారు క్రీ.శ. 610) చేరుకున్నప్పుడు, జిబ్రయీల్ దూత తొట్ట తొలిసారిగా దైవవాణిని తీసుకొని 'హిరా' కొండ గుహకు వచ్చారు. అప్పుడే ఆయనకు నుబువ్వత్ (దైవదౌత్య బాధ్యత) అనుగ్రహించబడింది. ఆ తర్వాత ఆయన తన పూర్తి జీవితాన్ని – ధర్మానికి, దైవ సందేశాన్ని, ఖుర్ఆన్ ప్రబోధనల్ని తన జాతి ప్రజలకు, ప్రపంచ ప్రజలందరికీ చేరవేయడానికే అంకితం చేసేశారు. ప్రజలందరూ మంచితనం, మార్గదర్శకత్వం ద్వారా శాంతిని, సౌఖ్యాన్ని, సమృద్ధిని సాధించేలా ఓ బలమైన జీవిన సంవిధానాన్ని వారికి అందించారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా అన్నాడు: ముహమ్మద్ (స)! మేము నిన్ను యావత్తు ప్రపంచవాసుల పాలిట (దైవ) కారుణ్యంగా చేసి పంపాము. (సూరత్ అల్-అన్బియా: 107)

ఆయన (స) కుటుంబ జీవితం

* మహమ్మద్ (స) 25 సంవత్సరాల వయసులో హజ్రత్ ఖదీజా (ర.అ) గారిని వివాహం చేసుకున్నారు. ఆయన భార్య ఖదీజా బిన్త్ ఖువైలిద్, బనూ అసద్ యొక్క గొప్ప కుటుంబానికి చెందిన వితంతువు మహిళ. ఆమె ప్రజలచే గొప్పగా ప్రశంసించబడిన, గౌరవించబడిన మహిళ. . ముహమ్మద్ (స) ఆమె సొమ్ముతో వ్యాపారం చేశారు. ప్రజలతో ప్రవక్త (స) వారి ఉత్తమ ప్రవర్తనా సరళిని, ఆయనలోని నీతీ నిజాయితీని, ఉన్నత నైతిక విలువల్ని చూసి ఆమె ప్రభావితురాలయింది. మూడో వ్యక్తిని మధ్యవర్తిగా చేసి వివాహ సందేశాన్ని ప్రవక్త (స) వారి వద్దకు పంపారు.

విజయవంతమైన వైవాహిక జీవితం

★ అత్యంత ప్రసిద్ధ కథనాల ప్రకారం హజ్రత్ ఖదీజా (ర) ముహమ్మద్ (స) కంటే 15 సంవత్సరాలు పెద్దవారు. వారిరువురూ ఒకే స్థాయి సామాజిక వర్గాలకు చెందినవారు.

★ అన్యోన్య దాంపత్యానికి వయసు భేదం అవరోధం కాదు. దంపతుల మధ్య ప్రేమానురాగాలు, శ్రేయోశుభాలు, పరస్పర నమ్మకం, ఒండొకరిని అర్థం చేసుకునే గొప్ప మనసుంటే – ఒక ఆదర్శ కుటుంబ స్థాపన, ఒక సజ్జన సంతాన సుశిక్షణ సాధ్యమవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. హజ్రత్ ఖదీజా (ర) గారితో ప్రవక్త (స) వారి ఆదర్శ దాంపత్యం 25 వసంతాలు పూర్తి చేసుకుంది. చివరికి హజ్రత్ ఖదీజా (ర) గారు క్రీ.శ 619లో 65 సంవత్సరాల వయసులో మరణించారు.

ఏడుగురు పిల్లలకు తండ్రి

★ దైవ ప్రవక్త (స) గారికి హజ్రత్ ఖదీజా (ర) గారితో నలుగురు కుమార్తెలు కలిగారు. వారి పేర్లు: జైనబ్, రుకయ్యా, ఉమ్ కుల్సూమ్ మరియు ఫాతిమా (రజియల్లాహు అన్హున్న). ఇద్దరు కుమారులు – వారి పేర్లు: అల్–ఖాసిమ్, అతను మూడేళ్ల వయస్సులో మరణించాడు. అబ్దుల్లాహ్, అతను నాలుగు సంవత్సరాల వయస్సులో మరణించాడు.

★ ఆయన (స) వారి చివరి కుమారుడు మారియా అల్–కిబ్తియా (ర.అ) ద్వారా పుట్టాడు.పేరు ఇబ్రహీమ్, అతను పదిహేడు లేదా పద్దెనిమిది నెలల వయస్సులో మరణించాడు.

2 తోరా (తౌరాత్) మరియు ఇంజీల్ (సువార్త) లో ముహమ్మద్ (స)

ఇస్మాయీల్ వంశానికి చెందిన ప్రవక్త

మర్యమ్ కుమారుడు ఈసా గాధ కూడా. అతను తన జాతితో "ఇస్రాయీల్ సంతతి ప్రజలారా! నేను మీకోసం అల్లాహ్ పంపిన ప్రవక్తను. నాకు పూర్వం అవతరించిన తౌరాత్ గ్రంథాన్ని ధృవపరచేవాడ్ని. నా తర్వాత మరొక ప్రవక్త రానున్నాడని శుభవార్త అందజేస్తు న్నాను. అతని పేరు 'అహ్మద్' అవుతుంది" అన్నాడు. కాని అతను స్పష్టమైన నిదర్శనాలతో వారి వద్దకు వచ్చినప్పుడు వారు "ఇది మంత్రజాలం మాత్రమే" అన్నారు. (అస్-సఫ్: 6)

తోరా మరియు బైబిల్‌లో ముహమ్మద్ (స) వారి రాకడ మరియు ఆయన నిజమైన దైవ దౌత్యాన్ని సూచించే ప్రవచనాలు ఉన్నాయి, వీటిని కొందరు సమర్థిస్తారు మరికొందరు తిరస్కరించారు. ఈ పుస్తకంలో పాశ్చాత్య సమాజంలో సమర్థించిన ముస్లిమేతరుల అభిప్రాయాలను, ధర్మవేత్తల ఆమోదాన్ని పొందు పరుస్తున్నాము.

★ కొందరు – ఆదికాండములోని 21వ అధ్యాయము 17,18 వాక్యాలలో ఇస్మాయీల్ (అ) గురించి, ఆయన వంశానికి లభించబోయే అద్భుతమైన దైవ దీవెన గురించి స్పష్టంగా తెలుస్తుంది అన్నారు. అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) ప్రవక్త ఇస్మాయీల్ (అ) గారి వంశం నుండే వచ్చారు, ఆలాహ్ ఆయన్ను గొప్పగా దీవించి ఘనమైన సముదాయంగా చేశాడు. నేడు ఆన్లైన్లో అందరికి అందుబాటులో ఉన్న అరబీ బైబిల్లో గమనిస్తే దేవుడు అని తెలుగులో ఉన్న చోటల్లా అల్లాహ్ అని ఉంటుంది. ఆదికాండంలోని మొదటి పేజీలోనే 16 సార్లు అల్లాహ్ అన్న నామ ప్రస్తావన ఉంది.

దేవుడు ఆ చిన్నవాని మొరను వినెను. అప్పుడు దేవుని దూత ఆకాశము నుండి హాగరును పిలిచి హాగరూ నీకేమివచ్చినది? భయపడకుము; ఆ చిన్నవాడున్న చోట దేవుడు వాని స్వరము వినియున్నాడు; నీవు లేచి ఆ చిన్నవాని లేవనెత్తి నీ చేత పట్టుకొనుము; వానిని గొప్ప జనముగా చేసెదనని ఆమెతో అనెను. (ఆదికాండము 17,18 :21)

★ మార్గరెట్ ఎస్ కింగ్, ఆమె తన పుస్తకం "అన్‌వెయిలింగ్ ది మెస్సీయా ఇన్ ది డెడ్ సీ స్క్రోల్స్" (Unveiling the Messiah in the Dead Sea Scrolls)లో, ప్రకటన గ్రంథము: 19వ అధ్యాయము 11వ వాక్యాన్ని ఉదాహరిస్తూ ఇలా అంది: – ఈ వచనంలో చెప్పబడినట్టు – న్యాయంగా పరిపాలించి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన సాదిక్ (సత్యవంతుడు) మరియు అమీన్ (నమ్మకమైనవాడు) బిరుదులను పొందిన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివ సల్లం) కాకుండా ఎవరూ లేరు.

మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని. అప్పుడిదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దాని మీద కూర్చుండియున్నవాడు నమ్మకమైనవాడును సత్యవంతుడును అను నామము గలవాడు. (ప్రకటన గ్రంథము: 11 :19)

★ రచయిత పూర్తి నమ్మకంతో చెబుతున్న మాట ఏమిటంటే, శిలువ వేయబడిన యేసు గురించిన సత్యాన్ని దాచడానికి బైజాంటైన్ చర్చి ఉద్దేశపూర్వకంగా చారిత్రక యదార్థాలను గ్రంథాల నుండి తొలగించింది అన్నది. తొలగించబడిన కొన్ని విభాగాలను మళ్లీ జత చేయడానికి, డెడ్ సీ స్క్రోల్స్ మరియు కొత్త నిబంధన – సువార్తల మధ్య లంకె కోసం ప్రయత్నించడమే దీనికి ప్రబల నిదర్శనం అంటుందామె.

సినగోగ్ కి చెందిన యూదు రబ్బీ మోర్ట్ (మహి) విషయానికొస్తే, అతను పాత నిబంధనలోని శుభవార్తల గురించి చెడుబుతూ, ఇవి ఇస్మాయిల్ వారసుల నుండి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రాకను సూచిస్తాయి అని చెప్పింది. వాటిలో ఒక శుభవార్తను మేము ఇక్కడ ఇస్తున్నాము.

శేయీరులోనుండి వారికి ఉదయించెను ఆయన పారాను కొండనుండి ప్రకాశించెను వేవేల పరిశుద్ధ సమూహముల మధ్య నుండి ఆయన వచ్చెను ఆయన కుడిపార్శ్వమున అగ్నిజ్వాలలు మెరియుచుండెను. (ద్వితీయోపదేశకాండము 2 :33)

★ పారాను భూమి ఇస్మాయీలు మరియు అతని వారసుల భూమి అని రబ్బీ మోర్ట్ చెప్పారు. ఇది ముహమ్మద్ ప్రవక్త గురించిన సూచన...!

★పవిత్ర ఖుర్లోఆన్ లోని సూరా అత్–తీన్ మూడు ప్రదేశాలను ప్రసావించిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. వాటిలోని ప్రతి ప్రాంతంలో వజ్ర సంకల్పులైన ఒక ప్రవక్తను అల్లాహ్ పంపాడు.

(1) అంజూరపు పండ్లు మరియు ఆలివ్ వృక్షాల దేశం జెరూసలేం, ఇక్కడికి అల్లాహ్, మర్యమ్ (అ) కుమారుడైన యేసు (అ)ను ప్రవక్తగా చేసి పంపాడు.

(2) సీనాయ్ కొండ అనేది సినాయ్ పర్వతం, ఈ పర్వతం మీదనే అల్లాహ్ ప్రవక్త మూసా (అ)తో మాట్లాడాడు

(3) శాంతినగరం – సురక్షిత పట్టణం అంటే మక్కా. ఈ ప్రాంతంలో ముహమ్మద్ (స) వారిని అల్లాహ్ తన అంతిమ ప్రవక్తగా చేసి పంపాడు.

★ రబ్బీ మోర్ట్ పరమగీతము అధ్యాయం 5, వాక్యం 16ను ఉదాహరించారు, ఇది ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం గురించి స్పష్టంగా పేర్కొనబడిన సూచన. కొందరు "ముహమ్మదీమ్" అనే పదాన్ని "అతిమధురము" లేదా "అతికాంక్షణీయుడు" అని అనువదించడానికి కొన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, ఆ వచనం ఇలా ఉంది:

అతని నోరు (మాట) అతిమధురము. అతడు (ముహమ్మదీమ్) అతికాంక్షణీయుడు యెరూషలేము కూమార్తెలారా, ఇతడే నా ప్రియుడు ఇతడే నా స్నేహితుడు. (పరమగీతము– 5:16)

★ రబ్బీ మోర్ట్ యెషయా 60:7 నుండి ప్రభువు చెప్పిన ఈ భాగాన్ని ఉదహరించాడు:

నీ కొరకు కేదారు గొఱ్ఱె మందలన్నియు కూడుకొనును? నెబాయోతు పొట్టేళ్లు నీ పరిచర్యకు ఉపయోగములగును అవి నా బలిపీఠము మీద అంగీకారములగును నా శృంగార మందిరమును నేను శృంగారించెదను. (యెషయా 7 :60) (మూల గ్రంథంలో నా మహోన్నత గృహము, (house of glory) – అని ఉంటే తెలుగులో శృంగార మందిరము అని, శృంగారించెదను అని ఎలా అనువదించారో?)

★ హౌస్ ఆఫ్ గ్లోరీ – కీర్తి గృహము అంటే, ఇబ్రాహీమ్ ప్రవక్త తన కుమారుడు ఇస్మాయీల్ తో కలిసి నిర్మించిన కాబా తప్ప మరేది కాజాలదు అని రబ్బీ మోర్ట్ అభిప్రాయ పడ్డాడు. ఇక కేదార్ అతను ఇస్మాయిల్ సంతతిలో ఒకడు తెలిసిందే. అతను కేదార్, ప్రవక్త ముహమ్మద్ (స) వారి పూర్వీకులలో ఒకరు. పొతే, నెబాయోత్ అనే పదానికి ఇస్మాయీల్ కుమారుడు అని అర్థం.

★ రబ్బీ మోర్ట్ బుక్ ఆఫ్ యెషయా (60:3)లో (Gentile) అనే పదాన్ని ఉదహరించాడు. ఇది "నేషన్స్" జనములు అని అనువదించబడింది. ఇది కొన్ని పుస్తకాలలో దీని అర్థం యూదులు కాని నిరక్షరాస్యులు. ఎవరి మీదయితే ఎలాంటి ఆకాశ గ్రంథము అవతరించలేదో వారు. వారే ప్రవక్త ముహమ్మద్ (స) వారి అనుయాయులు. ప్రవక్త ముహమ్మద్ (స) నిరక్షరాస్యుల మధ్యకు పంపబడ్డాడు అయన వారిని కటిక చీకట్ల నుండి వెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన తర్వాత అనేక తెగల నాయకులు మరియు అనేక దేశాల రాజులు ముస్లింలుగా పరివర్తనం చెందారు.

జనములు నీ వెలుగునకు వచ్చెదరు రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు.(యెషయా 3 :60)

అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం రాక గురించిన సూచనలు పాత నిబంధన మరియు కొత్త నిబంధనలకు మాత్రమే పరిమితం కాకుండా ఇతర పవిత్ర గ్రంథాలలో కూడా వచ్చాయి. వాటిని మేము ఇక్కడ ముక్తసరిగా ఇస్తున్నాము.

* మేము ఇక్కడ "గింజా రబ్బా", గురించి చెప్పాలనుకుంటున్నాము. (Ginza Rabba) అంటే మాండయిక్ భాషలో "గొప్ప నిధి" అని అర్థము. సబియన్–మాండయన్ మతం యొక్క పవిత్ర గ్రంథాలలో ఇది ఒకటి, ఈ పుస్తకంలో ఆదమ్, షీస్ మరియు సామ్ కి సంబంధించి ప్రతులు ఉన్నాయని వారు నమ్ముతారు. వారి పవిత్ర గ్రంథంలో 18 పుస్తకాలు, 62 సూరాలు ఉన్నాయి. మొత్తం సుమారు 600 పేజీలు ఉన్నాయి. వీటిలో మేము మొదటి పుస్తకం, పేజీ 10 నుండి ఈ పేరా 58–53ని ఉదాహరిస్తున్నాము.

"నేను పవిత్ర సందేహశహరుడను, వెళ్లి ఆదమ్ మరియు ఈవ్ (హవ్వా)లను బిగ్గరగా పిలవమని నా ప్రభువు నన్ను ఆదేశించాడు. ఆదమ్ కు అతని హృదయం ప్రకాశవంతం అయ్యేలా బోధ చేయండి.. అతని మనస్సు మరియు ఆత్మ ప్రకాశవంతం అయ్యేలా అతన్ని సంస్కరించండి. అతనిపై దయ చూపండి, మీరు మరియు మీతో ఉన్న ఇద్దరు దైవ దూతలు, ఈ ప్రపంచంలోకి వెళ్లి, అతనికి, అతని భార్య మరియు అతని పిల్లలకు జ్ఞానాన్ని నేర్పండి, తద్వారా సాతాను వారిని ప్రలోభపెట్టడు. అఖండ జ్యోతి అయిన రాజును స్తుతిస్తూ రోజుకు మూడుసార్లు మరియు రాత్రికి రెండుసార్లు ప్రార్థన చేయమని వారికి నేర్పండి."

★ అంతిమంగా అదగదల్చుకున్నది ఏమిటంటే, ప్రతిరోజూ ఐదుసార్లు నమాజు చేస్తారు అన్న ఈ భవిష్యవాణి ముస్లింలకు కాక ఇంకెవరికి వర్తించగలదో చెప్పండి! చూడబోతే, ముస్లింలు ఆది మానవులు మరియు ప్రవక్త అయిన ఆదమ్ (అ) మొదలు అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వరకు అల్లాహ్ ఎన్ని గ్రంథాలను అయితే అవతరింపజేశాడో వాటన్నింటి విశ్వసిస్తారు.

★ అదే విధంగా, ముహమ్మద్(స) రాక గురించి హిందూ మత గ్రంథాలలో సయితం భవిష్యవాణి చెప్పబడింది. , వేదాలలో ఆయన 'నరాషన్స్' పేరుతో 31 ప్రదేశాలలో వర్ణించబడ్డారు. పురాణాలలో కల్కి అవతారం పేరుతో వర్ణించబడ్డారు. వేదాల్లో ఉపయోగించిన 'నరాషన్స్' అనే పదము, 'నర్' మరియు "ఆషన్స్' అనే రెండు పదముల కలయిక వల్ల ఏర్పడింది. 'నర్' అనగా నరుడు, మానవుడు, ఇక 'ఆషన్స్' అంటే పొగడబడిన లేక ప్రశంసించబడిన అని అర్థం వస్తుంది. సాయన ఆచార్యుడు (పద్నాల్గవ శతాబ్దపు వేదవ్యాఖ్యానకర్త) 'నరాషన్స్'కు అర్థం మానవుల ద్వారా ప్రశంసించబడిన'అని చెప్పాడు.

ఇది కర్మధారయ సమాసమునకు చెందిన శబ్దం. దీన్ని విడదీస్తే "నరశ్చాసౌ–ఆషన్స్" అంటే 'ప్రశంసించబడిన మానవుడు' అని వస్తుంది. డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారు ఇలా అంటారు. 'నరాషన్స్' అనే పదమే, ఎవరయితే 'ప్రశంసించబడ్డాడు' అనే ప్రత్యేక గుణాన్ని తెలుపుతుందో, అతను మనుష్యుడనే విషయాన్ని తేటతెల్లం చేస్తున్నది. (నరాషన్స్ అంతిమ రుషి. రచన డాక్టర్ వేధప్రకాశ్ ఉపాధ్యాయ్ పేజి5–)

★ 'నర్' అనే పదానికి అర్థం నరుడు, మానవుడు అని వస్తుంది. 'నర్' అనేది మానవుని కోసం వాడబడే పర్యాయపదాల్లో ఒకటి. 'నరాషన్స్'లాగానే ముహమ్మద్ అనే పదానికి అర్థం 'ప్రశంసించబడిన' అని వస్తుంది. ముహమ్మద్ అనే పదము 'హమ్ద్' అనే మూలం నుండి వచ్చింది. హమ్ద్ అంటే 'ప్రశంసించటం' అని అర్థం వస్తుంది. ఇక ముహమ్మద్ అంటే ప్రశంసించ బడినవాడు, లేక ప్రశంసించబడిన వ్యక్తి అని అర్థం వస్తుంది. రుగ్వేదంలో 'కీర్' అనే పేరు వచ్చింది. దీని అర్థం దేవున్ని స్తుతించేవాడు, దేవున్ని కీర్తించేవాడు' అని వస్తుంది. 'అహ్మద్' అనే పదానికి కూడా అచ్చం ఇదే అర్థం వస్తుంది. 'అహ్మద్' అనేది మహనీయ ముహమ్మద్ (స) ఇంకొక పేరు. (పండిట్ రవీంద్రనాథ్ త్రిపాఠి గారి వ్యాసం– కాంతి వారపత్రిక 28 అక్టోబర్ 4 నవంబరు 1990 సంచిక) రుగ్వేదంలోని అసలు శ్లోకం ఇలా ఉంది.

యో రఘ్రస్యోచోదితాయః కృశస్యయో
బ్రహ్మణో నాధమానస్య కీరైః (రుగ్వేదం: 6-12-2)

★ వేదాల్లో, రుగ్వేదం అన్నిటికంటే ప్రాచీనమైనది. అందులో 'నరాషన్స్' పదంతో ప్రారంభమయ్యే ఎనిమిది మంత్రాలున్నాయి. రుగ్వేదంలోని మొదటి మండలం, పదమూడవ సూక్తములోని మూడవ మంత్రం, పద్దెనిమిదవ సూక్తము తొమ్మిదవ మంత్రం, నూట ఆరవ సూక్తములోని నాలుగవ మంత్రంలో 'నరాషన్స్'ను పేర్కొనటం జరిగింది.

ప్రవక్త ముహమ్మద్ (స) వారి పుట్టిన తేదీ ప్రస్తావన: కల్కి పురాణం (15/2)లో వచ్చింది. జన్మస్థలం మరియు తల్లిదండ్రుల ప్రస్తావన: శ్రీమద్ భగవద్ మహాపురాణంలో (18/2/12) కల్కి అవతారం యొక్క జన్మస్థలం 'శంభాల్.' 'శంభాల్' అంటే అరబిక్‌లో 'శాంతి ప్రదేశం మరియు మక్కా'. దీనిని "బలదున్ అమీన్" అంటారు, అంటే 'శాంతి నగరం'. "విష్ణుయాష్" కల్కి తండ్రి పేరుగా పేర్కొనబడింది. ముహమ్మద్ (స) గారి తండ్రి పేరు 'అబ్దుల్లాహ్' మరియు 'విష్ణుయాష్' యొక్క అర్థం 'అబ్దుల్లాహ్'కి సమానం, 'విష్ణు' అంటే 'అల్లాహ్' మరియు 'యష్' అంటే 'బందా' అంటే 'అల్లాహ్ దాసుడు' (అబ్దుల్లాహ్). అంటే 'సేవకుడు' అంటే 'అల్లాహ్ సేవకుడు' (అబ్దుల్లాహ్).

అదేవిధంగా, కల్కి తల్లి పేరు 'సుమతి' (సోమావతి), దీని అర్థం 'శాంతి. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివ సల్లం) తల్లి పేరు కూడా 'ఆమినః', దీని అర్థం 'శాంతి'

(వివరణాత్మక సమాచారం కోసం, డా. వేద్ ప్రకాష్ ఉపాధ్యాయ్ యొక్క రెండు పుస్తకాలు "కల్కి అవతార్ మరియు ముహమ్మద్ సాహెబ్" మరియు "నరాషన్స్ అండ్ ది లాస్ట్ రిషి", అదే విధంగా డాక్టర్. M.A. శ్రీ వాస్తవ్ పుస్తకం "హజ్రత్ ముహమ్మద్ మరియు భారతీయ మత గ్రంథాలను " చూడగలరు.)

3 ఇస్లాం ధర్మ అవగాహనం కోసం కొన్ని ముఖ్యమైన వెబ్సైట్లు

www.islamhouse.com
www.guidetoislam.com
www.discoverislambh.com
www.discoverislam.net
www.discoverislam.co.uk
www.ipc.org.kw



4 ఇస్లాం ఒక చూపులో

ఇస్లాం ధర్మాన్ని సంపూర్ణ జీవన సంవిధానంగా సంక్షిప్తంగా వివరించడం జరిగింది.

1. ఇస్లాం పరిచయం

ఇస్లాం ఏకేశ్వరోపాసన (తౌహీద్కు)కు సంబంధించిన ధర్మం. అది ప్రజలందరికీ (వారినిని సృష్టించిన) ప్రభువు తరఫు నుండి అందజేయబడిన సార్వజనీన సందేశం, అది మానవాళికి వారి ప్రభువు తరఫు నుండి చిట్టచివరి గ్రంథాన్ని (ఖుర్ఆన్ ను) అందజేస్తుంది. మనసా, వాచా, కర్మణ – త్రికరణ శుద్ధితో దాన్ని స్వీకరించిస్తే, ఇస్లాం ఒక సంపన్న, సంపూర్ణ జీవన సంవిధానం, తిరుగు లేని ప్రపంచ నాగరికత అవుతుంది.

2. ఒకే ఒక్క దేవుడు

ముస్లింలు, విశ్వాన్ని మరియు విశ్వంలోని చరాచరాలన్నింటిని సృష్టించిన ఒక నిజ దేవుడిని నమ్ముతారు. వారు ఆయనను మాత్రమే ఆరాధిస్తారు, ఆయనతో ఎవరినీ సహవర్తులుగా చేసి కొలవరు. ఆ నిజ ఆరాధ్యుని పేరే అల్లాహ్. ఆయన తప్ప నిజ ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన తప్ప మరెవ్వరూ ఆరాధనకు అర్హులు కారు. ఆయనకు భాగస్వాములు లేదా భార్యాపిల్లలు లేరు. ఆయన మాత్రమే మొత్తం విశ్వాన్ని నియంత్రించేవాడు, మరియు అయన మాత్రమే అందరికీ జీవితాన్ని ప్రసాదించేవాడు. ప్రజలందరూ వారి మరణానంతరం ఆయన వద్దకే తిరిగి వస్తారు.

3. ఇస్లాం భావార్థం

1) ఇస్లాం అంటే సమస్త జీవారాసులను సృష్టించిన ఒకే నిజ దేవునికి (సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు) సమర్పణ విధేయత. (2) ఇస్లాం అంటే మనం శాంతిని పొందడం, ఇతరులకు శాంతిని అందించడం. ఈ అర్థాల ప్రకారం, ఇస్లాం అనేది సమస్త మానవాళి కోసం అల్లాహ్ సమ్మతించి ఆమోదించిన జీవన సంవిధానం, తొలి మానవుడు మరియు ప్రవక్త అయిన హజ్రత్ ఆదమ్ (అ) మొదలు అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వరకు లోక కల్యాణార్థం వచ్చిన ప్రవక్తలందరి సందేశ సారం.

4. ఇస్లాం ధర్మ మూలం మరియు వ్యాప్తి

ఇస్లాం అంతిమ సందేశం మక్కాలో సంపూర్ణమయింది. అయితే మొదటి ఇస్లామీయ సువ్యవస్థ మదీనాలో (మక్కాకు ఉత్తరాన 400 కిమీ) స్థాపించబడింది. క్రీ.శ.623లో మహమ్మద్ ప్రవక్త మరియు ఆయన సహచరులు కొందరు అక్కడికి వలస వెళ్లారు.

ప్రవక్త ముహమ్మద్ (స) మరణం తరువాత, ఆయన సహచరులు మరియు వారి అనుచరులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఇస్లాం సందేశాన్ని తెలియజేయడానికి కంకణం కట్టారు.క్రీ.శ.636లో, పాలస్తీనా, సిరియా, ఈజిప్ట్ మరియు ఉత్తర ఆఫ్రికాలోని చాలా ప్రాంతాలతోపాటు భారత దేశానికి కూడా ఇస్లాం చేరుకుంది.

మాలిక్ బిన్ దీనార్, 20 మంది ముహమ్మద్ ప్రవక్త అనుయాయులు, మొదట కేరళలోని, కొడుంగళూర్ వచ్చారు. వీరు భారతదేశంలో ప్రవేశించినపుడు, ఈ రాష్ట్రాలలో ఇస్లాం ధర్మానికి మంచి స్పందన లభించింది. తదనంతరం, ఇతర రాష్ట్రాలలో కూడా మంచి స్పందన లభించింది. ఇస్లామీయ తత్వం, ఏకేశ్వరోపాసక నియమం, సర్వమానవ సోదరభావన, సమానత్వ ప్రవచనాలు, శాస్త్రాలతో కూడిన ఖుర్ఆన్, సాదా సీదా జీవన సరళి, మున్నగు విషయాలు ప్రజలపై ప్రభావం చూపాయి. మాలిక్ బిన్ దీనార్ మొదటి మస్జిద్ ను నిర్మించా రు, ఈ మస్జిద్ భారతదేశంలోనే కాక భారత ద్వీపకల్పంలోనే ప్రథమ మస్జిద్ కూడానూ. ఇది క్రీ.శ. 629 లో నిర్మింపబడినదని అంటారు. మరి ఒక ముఖ్యమైన ప్రాముఖ్యతను ఈ మస్జిద్ సంతరించుకొంది. అది ఏమనగా, సౌదీ అరేబియాలోని మదీనా తరువాత ఈ మస్జిద్ 'శుక్రవారపు ప్రార్థనలు' జరుపుకున్న ప్రపంచంలోనే రెండవ మస్జిద్. క్రీ.శ.642లో ఇస్లాం పర్షియాకు చేరుకుంది. అదనంగా, ఇస్లాం ఏడవ శతాబ్దంలో చైనాకు చేరుకుంది.

5. ప్రపంచంలో ముస్లింల సంఖ్య

తాజా గణాంకాల ప్రకారం ప్రపంచంలోని ముస్లింల సంఖ్య దాదాపు 1.8 బిలియన్లు. ఇస్లాం భూమిపై రెండవ అతిపెద్ద మతం. వారు 50 దేశాలలో అత్యధిక జనాభాను కలిగి ఉన్నారు. ముస్లింలలో %20 మాత్రమే అరబ్బులు.

6. ఇస్లాం ధర్మ నిర్మాణం

ఇస్లాంను రెండు భాగాలుగా విభజించవచ్చు:– (1) ఇస్లామీయ విశ్వాసం (2) ఇస్లామీయ ధర్మ శాస్త్రం (చట్టం మరియు జీవన విధానం). వాటిని సాధారణంగా అరబిలో (అకీదః మరియు షరీఅహ్) అని పిలుస్తారు.

అకీదః అనేది ఇస్లాం "నమ్మకం" అది ఇస్లాంలోని అవిభాజ్యాంశం, కీలక భాగం. విశ్వాసం (ఈమాన్) ఆరు విధాలుగా ఉంటుంది. అవి – అల్లాహ్ పై దృఢమైన విశ్వాసం. ఆయన మనల్ని – ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, మరణానంతర జీవితాన్ని, మంచీ చేదు విధివ్రాతలను విశ్వసించమని ఆజ్ఞాపించాడు.

ఇస్లామీయ ధర్మ శాస్త్రం అనేది "ఆచరణ" సంబంధితమైనది. అది ఇస్లామీయ సువ్యవస్థ, చట్టం మరియు జీవన విధానం. ఇది ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (స) వారి (సున్నత్) బోధనలలో వివరించబడింది. అది మూడు ప్రధాన శాఖలను నియంత్రించే నియమాలు, నిబంధనలు మరియు మార్గదర్శకాలను సూచిస్తుంది:

–1ఆచారాలు/ఆరాధనలు. –2 నైతికత మరియు నీతి (ముస్లిం ప్రవర్తనలో అంతర్భాగంగా ఉండాలి). –3 వ్యక్తుల మధ్య లావాదేవీలు (సామాజిక/ఆర్థిక విషయాలు).

7. ఇస్లాం ధర్మ అయిదు మూలస్థంభాలు

ఇస్లాం ధర్మ అయిదు మూలస్థంభాలు ఇస్లాంలో ఆరాధనల స్థానం కలిగి ఉంటాయి. వీటిని ప్రతి ముస్లిం తప్పనిసరిగా మనస్ఫూర్తిగా విశ్వసించాలి, అవయవాలలో ఆచరణ ఛాయను ఇవ్వాలి. వీటిని దైవ ప్రవక్త (స) ఒక హదీసులో క్రోడీకరించారు: ఇస్లాం ధర్మం అయిదు మూలస్థంభాల మీద ఆధార పడి ఉంది. షహాదహ్ (సాక్ష్యం" లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదన్ రసూలుల్లాహ్. సలాహ్ (నమాజ్ లేదా ప్రార్థన). సౌమ్ (రమజాన్ ఉపవాసం). జకాత్ (విధి ధర్మం).హజ్ (మక్కా యాత్ర). (బుఖారీ, ముస్లిం)

ఒక వ్యక్తి మనసా, వాచా, కర్మణ – త్రికరశుద్ధితో సాక్ష్య వచనాలు పలికి ఇస్లాం ధర్మంలో ప్రవేశిస్తాడు. అంటే తన సకల ఉపాసనారీతులను, ఆరాధన పద్ధతులను కేవలం అల్లాహ్ కోసం మాత్రమే ప్రత్యేకిస్తాడు. సమస్త విధి విధానాల్లో అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (స) వారిని అనుసరిస్తాడు. ఇక నమాజు అంటారా, అది ధర్మానికి ధ్వజస్థంభం వంటిది. దివారాత్రుల్లో అయిదు సార్లు చేయబడుతుంది. జకాతు – ఏడాదికి ఒకసారి చెల్లించబడుతుంది. దాని ఆదేశ వివరాలు ప్రత్యేకంగా ఉన్నాయి. అలాగే యుక్త వయసుకు చేరిన ప్రతి ముస్లిం రమజాను మాసపు ఉపవాసాలు పాటించాలి, జీవితంలో ఒక్కసారయినా స్థోమత ఉంటే హజ్జ్ చెయ్యాలి.

౮. ఇస్లాంలో చేయవలసినవి మరియు చేయకూడనివి

విశ్వాసం మరియు సదాచారణ రెండు విదదీయ సాధ్యం కాని అవిభాజ్యాలు. అల్లాహ్ నిషేధించినవి తప్ప మిగతావన్నీ ధర్మసమ్మతమైనవే అన్నది జీవన వ్యవహారాలకు సంబంధించిన మూల సూత్రం. క్రింది ఆయతులో అల్లాహ్ తన దాసుల మీద హరామ్ గావించిన విషయాలను ముక్తసరిగా పేర్కొనడం జరిగింది.

"మీ ప్రభువు మీపై ఎలాంటి ఆంక్షలు విధించాడో తెలుపనా" అని వారికిలా చెప్పు:ఆయనకు ఎవరినీ సాటి కల్పించకూడదు. తల్లిదండ్రుల పట్ల సద్భావనతో మసలుకోవాలి. దారిద్ర్య భయంతో మీ సంతానాన్ని (చేజేతులా) హతమార్చుకోకండి. మేము మీకూ ఆహారమిస్తు న్నాము, వారికీ ఆహారమిస్తున్నాము. నీతిబాహ్యమైన పనుల దరిదాపులక్కూడా వెళ్ళకండి– రహస్యంగానైనా, బహిరంగంగానైనా సరే. న్యాయప్రాతిపదికపై తప్ప దేవుడు నిషేధించిన ఏ ప్రాణినీ చంపకండి. మీరు అర్థంచేసుకొని మసలుకుంటారని దేవుడు మీకీ విషయాలు బోధిస్తున్నాడు.

అనాథ బాలలు యుక్త వయస్సుకు చేరుకోనంతవరకు సక్రమ పద్ధతి ద్వారా తప్ప వారి సొమ్ము సమీపానికి పోకండి.తూనికల్లో, కొలతల్లో పూర్తిగా న్యాయం పాటించండి. ప్రతి వ్యక్తిపై మేము అతను మోయగలిగినంత బాధ్యతాభారమే మోపుతాము. వ్యవహారం మీ బంధువులకు సంబంధించినదైనా సరే న్యాయంగా మాట్లాడండి. దేవుని విషయంలో మీరు చేసిన ప్రమాణాన్ని నిలబెట్టుకోండి. మీరు విషయాన్ని గుర్తుంచుకుంటారని దేవుడు మీకిలా హితోపదేశం చేస్తున్నాడు. ఇదే తాను నిర్దేశించిన రుజుమార్గమని, మీరు ఈ మార్గానే నడవాలని ఆయన మీకు ఉపదేశిస్తున్నాడు. ఇతరులు చూపే మార్గాలు అనుసరించకూడదని, అలా అనుసరిస్తే వారు ఆయన మార్గం నుండి మిమ్మల్ని తప్పిస్తారని నచ్చజెప్తున్నాడు.

మీరు చెడుల జోలికి పోకుండా భయభక్తులతో మసలుకుంటారని దేవుడు ఈ విధంగా మీకు హితోపదేశం చేస్తున్నాడు. (అల్–అన్‌ఆమ్: 153–151)

౯. డ్రస్ కోడ్ - వస్త్రధారణ

మహిళలు: యుక్తవయస్సు వచ్చినప్పుడు మాత్రం శరీరం మరియు తల వెంట్రుకలను కప్పి ఉంచే నిరాడంబరమైన వస్త్రధారణ చేసుకోవాలి.

పురుషులు: ప్రధానంగా నాభి (బొడ్డు) నుండి మోకాళ్ల వరకు కప్పి ఉంచే నమ్రతతో కూడిన వస్త్రధారణ చేసుకోవాలి.

10. అల్లాహ్ వాక్యం పవిత్ర ఖుర్ఆన్

"ఖుర్ఆన్" ఇస్లాం ధర్మ గ్రంథం. దీనిని "పవిత్ర ఖుర్ఆన్" "పరిశుద్ధ ఖుర్ఆన్" అని పిలుస్తారు. దీనిని ముస్లింలు అల్లాహ్ అంతిమ గ్రంథంగా నమ్ముతారు. అది అల్లాహ్ మానవాళి కోసం పంపిన అన్ని మునుపటి గ్రంథాలను (వ్యాఖ్యానాలు మరియు మార్పులు లేకుండా వాటి అసలు రూపాల్లో) స్వీకరిస్తుంది. ప్రవక్త ఇబ్రాహీమ్ (అ)కు ఇవ్వబడిన సుహుఫ్ (ప్రతులు), ప్రవక్త దావూద్ (అ)కు ఇవ్వబడిన జబూర్ (కీర్తనలు), ప్రవక్త మూసా (అ) కు ఇవ్వబడిన తౌరాత్ (తోరా) మరియు ప్రవక్త ఈసా (అ)కు ఇవ్వబడిన ఇంజీల్ (దేవుని సువార్త) వంటి దైవ గ్రంథాలను ధృవీకరిస్తుంది, వాటి సారాంశాన్ని సంరక్షిస్తుంది.

ఖుర్ఆన్ భూమిపై ఉన్న సురక్షిత దైవగ్రంథం. అది మానవులచే మార్పుచేర్పులు చేయబడకుండా అల్లాహ్ వాక్యాలను కలిగి ఉన్న ఏకైక గ్రంథం. అది సకల వక్రీకరణలు, వక్ర భావాల నుండి భద్రపరచబడిన అద్వితీయ అద్భుత దైవగ్రంథం.

అది దేవుని చట్టం మరియు అల్లాహ్ ఆజ్ఞలతోపాటు ప్రజలందరి కోసం సార్వజనీన సందేశం. జాతులు మరియు భాషలతో సంబంధం లేకుండా ప్రపంచం నలుమూలల నివసించే కోట్లాది మంది ప్రజల హృదయాలను బలంగా ప్రభావితం చేసిన శక్తివంతమైన గ్రంథం . అలాగే ప్రాంతానికి, భాషకి, జాతికి అతీతంగా లక్షలాది మంది ప్రజలచే మొదటి నుండి చివరి వరకు కంఠస్తం చేయబడి భద్రపరచబడిన మహాద్భుత గ్రంథం.

11. ఆహార పానీయాలు

పంది మాంసం, చనిపోయిన జంతువుల మాంసం, కోరలు గల క్రూర మృగాల మాంసం, పంజా విసిరి వేటాడే ప్రతి పక్షి మాంసం తినడం ఇస్లాంలో నిషేధించబడింది.

ఇస్లామీయ శాస్త్రం జంతువులను వధించే పద్ధతిని నిర్దేశిస్తుంది. వాటిపై అల్లాహ్ నామాన్ని పేర్కొనమని ఆదేశిస్తుంది. ఇక చేపలు మరియు సముద్రపు ఆహారం విషయానికొస్తే, అవి ఇస్లాంలో హలాల్. ఇస్లాం హానికరమైన రక్తం, ఆల్కహాల్ మరియు అన్ని రకాల మత్తు పదార్థాలను త్రాగడాన్ని నిషేధిస్తుంది. ఎందుకంటే – మత్తుపానీయాలు తక్కువ తాగినా లేదా ఎక్కువ తాగినా మతి భ్రమించేలా చేస్తాయి గనుక. తక్కువ మోతాదులో ఉన్నా, ఎక్కువ మోతాదులో ఉన్నా మత్తు ఆకలిగించే ప్రతిదీ హరామ్..

12. వారాంతం

ముఖ్యంగా ముస్లిం దేశాలలో శుక్రవారం ముస్లింలకు విశ్రాంతి దినం. పురుషులు తప్పనిసరిగా మస్జిద్ కు వెళ్లి శుక్రవారం ప్రార్థనలు చేయాలి. అల్లాహ్ ఆదేశం మరియు దైవ ప్రవక్త (స) సున్నత్‌ను అనుకరిస్తూ శుక్రవారం రెండు ప్రసంగాలను వినాలి..

13. ముస్లింల పండుగలు

ఈద్ అల్ –ఫితర్, షవ్వాల్ మొదటి రోజు, రమజాను ఉపవాసాలు విరమించే రోజు. ముస్లింలు సాధారణంగా రెండు లేదా మూడు రోజులు ఈ పండుగ జరుపుకుంటారు.

ఈద్ అల్ –అజ్హా జుల్ –హిజ్జా యొక్క పదవ రోజున వస్తుంది. ఈ సమయంలో హాజీలు ఖుర్బానీ ఇచ్చి దాని మాంసాన్ని పేదలకు, అగత్యపరులకు పంచుతారు. హజ్ క్రియలను పూర్తి చేస్తారు. హజ్ యొక్క ప్రాథమిక స్తంభమైన అరాఫత్ లో విడది చేసిన తర్వాతి రోజున ఈ పండుగ వస్తుంది. ముస్లింలు సాధారణంగా నాలుగు రోజులు ఈ పండుగ జరుపుకుంటారు. (ఖుర్బానీ దినం మరియు 3 తష్రీక్ దినాలు)

14. ఇస్లాంలోని పవిత్ర స్థలాలు

(1) మక్కాలోని మస్జిద్ హరామ్. ఇందులో కాబా ఉంది. నిజ ఆరాధ్యుడైన అల్లాహ్ ను కీర్తించడానికి మరియు ఆరాధించడానికి భూమిపై నిర్మించబడిన మొదటి ప్రార్థనా గృహం. ప్రవక్త ఇబ్రాహీం (అ) దానిని పునర్నిర్మించారు. మరియు దాని అసలు పునాదిపై దాని గోడలను ఎత్తారు. ప్రపంచం నలుమూలల నుండి ముస్లింలు మక్కాలోని మస్జిద్ హరామ్ లోని కాబా వైపు ముఖం చేసి ప్రార్థన చేస్తారు.

(2) మదీనాలోని ప్రవక్త ముహమ్మద్ (స) వారి మస్జిద్. ఇస్లామీయ సువ్యవస్థ వైపునకు ప్రస్థానం తర్వాత నిర్మించిబడిన మొదటి మస్జిద్. మానవాళికి దేవుని సందేశాన్ని తెలియజేయడానికి ప్రారంభ స్థానం.

(3) ఫాలస్తీనా (జెరూసలేం)లోని అల్-అక్సా మస్జిద్. ఒకే ఒక్క నిజ ఆరాధ్యుడైన అల్లాహ్ ను ఆరాధించడానికి భూమిపై నిర్మించబడిన రెండవ మస్జిద్. ఇది ఇస్లాంలో మొదటి "కిబ్లా" కూడా. ప్రార్థన సమయంలో దిశ కాబాకు మార్చడానికి ముందు ముస్లింలు ఈ దిశకు ముఖం చేసి ప్రార్థన చేసేవారు.

మూలాలు

- الدليل المختصر لفهم الإسلام (Brief Illustrated Guide About Islam) إبراهيم أبو حرب – دار السلام 1997
- الملخص المفيد في أحكام المسلم الجديد – وحدة البحث العلمي – إدارة الإفتاء – وزارة الأوقاف والشئون الإسلامية – دولة الكويت 2011
- تعريف عام بدين الإسلام – الشيخ علي الطنطاوي – دار المنارة – جدة – 2012
- دليل المسلم الجديد – أحكام ميسرة وتوضيحات شرعية – فهد بن سالم باهمام – شركة الدليل المعاصر 2013
- دليل الإسلام – معرض الإسلام – بريطانيا – 2007
- مقدمة مختصرة عن الإسلام – مركز أصول – الرياض – 2017
- موريس والقرآن – القصة الكاملة للدكتور موريس بوكاي الفاروق عبد العزيز – منارة 2016
- إعجاز القرآن (The Unchallengeable Miracles of the Quran) – يوسف الحاج أحمد – دار السلام – المملكة العربية السعودية 2010

ఎలక్ట్రానిక్ మూలాలు

- http://corpus.quran.com/translation.jsp
- https://www.eajaz.org/
- https://www.amnestyusa.org/the-worlds-worst places-to-be-a-woman/
- https://www.chicago.gov/city endepts/fss/supp_info/general_facts_aboutdomesticviolence.html
- https://www.thelocal.es/20180312/violence against-women-in-spain-highest-ever-in-2017
- https://www.arabnews.com/node/1374871/offbeat
- https://img.republicworld.com/republic-prod/stories/images/15925473495eec581593e13.jpg
- https://3.bp.blogspot.com/-zyyuGEB9wdM/T9Cx7IuUlxI/AAAAAAAABc4/qBR5zJJrh7A/s1600/Pic%2B012%Ba.jpg
- https://www.goodreads.com/book/show/14406797-unveiling-the-messiah-in-the-dead-sea-scrolls
- https://st-takla.org/Bibles/BibleSearch/showVerses.php?book=29&chapter=60&vmin=3&vmax=3
- http://www.quran-islam.org/main_topics/misinterpreted_verses/ummy_(P1231).html
- https://www.youtube.com/watch?v=707JA8JSubw
- https://www.youtube.com/watch?v=KmW5efES9KU
- https://www.youtube.com/watch?v=0oFBVEfh8uM
- https://mahiministries.wordpress.com/author/rabbimort/
- https://www.alukah.net/sharia/0/95699/

వ్యాఖ్యలు, అభిప్రాయలు